ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 843

Telephone: 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	పోస్టాఫీసు ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజరు
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 8 :: సంచిక 164 | విజయవాడ, డిసెంబర్ 15, 1967 శుక్రవారం | 6 పేజీలు :: 12 పైసలు

నౌకపై ప్రయాణించేసిన తిమింగిలం

సిడ్నీ, డిసెంబర్ 14— ఇటీవల రాత్రి [illegible] వస్తున్న ఒక నౌకను దారిలో ఒక బ్రహ్మాండమైన తిమింగిలం అడ్డగించింది. దాన్ని తీసుకుపోతూ ఓడ ఒక్కసారిగా ఆగిపోయింది. ఒక ఏడు గంటలు కూడా అగిపోయింది. ఎందువల్లనంటే, నీటి ఒడ్డుకి ఆ తిమింగిలం ఒక్కసారి ఎగిసి, ఓడ ముందు భాగంలో పక్కకు తూలుతుంది. అలా ఒక గంటసేపు ఆ తిమింగిలం ఓడ ముందు భాగంలో కూర్చుని ప్రయాణం చేసింది. దాన్ని తరిమివేయడానికి ఎంచేద్దామా అని అధికారులు ఆలోచిస్తుండగా, అకస్మాత్తుగా ఓడ ముందు భాగం మునిగింది. దానితో తిమింగిలం తిరిగి సముద్రంలో పడింది. ఓడ యథాప్రకారంగా ప్రయాణం చేసింది.

జాతీయ పరపతిమండలి ఏర్పాటుకు త్వరలో చర్యలు: మురార్జీ వెల్లడి

బ్యాంకులపై ప్రభుత్వ యాజమాన్యంపై కొద్దిరోజులలో బిల్లు ప్రతిపాదన

డైరెక్టర్లబోర్డు పునర్వ్యవస్థీకరణకు నిబంధనలు

రిజర్వుబ్యాంకికి మరింతగా అధికారాలు ఇవ్వడానికి నిరయించినట్టు ఉపప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—

బ్యాంకులపై ప్రభుత్వ యాజమాన్యాన్ని విధించే బిల్లులో డైరెక్టర్ బోర్డు పునర్వ్యవస్థీకరణకు, డైరెక్టర్ల అడ్వాన్సుల చెల్లింపును నిషేధించేందుకు ఉద్దేశించిన నిబంధనలు వుండగలవని ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడు లోకసభలో వెల్లడించారు.

డైరెక్టర్లకు సంబంధంవున్న సంస్థలకు కూడా అడ్వాన్సులు యివ్వరాదనే నిషేధం విధించే నిబంధనలు ప్రతిపాదించ వలసిన బిల్లులో వుండగలవని ఉపప్రధాని తెలిపారు.

బ్యాంకులపై ప్రభుత్వ యాజమాన్యం గురించి పార్లమెంటులో శ్రీ మురార్జీదేశాయ్ ప్రకటన చేస్తూ పరపతి విధానం గురించి మరింత సముచిత రీతిలో బడ్జెటును రూపొందించేందుకు జాతీయ పరపతి మండలిని ఏర్పాటు చేయడానికి సంబంధించిన ప్రతిపత్తి తీర్మానం త్వరలో ప్రతిపాదించడం జరగగలదని ఆయన వివరించారు.

మండలికి ఆర్థిక మంత్రి అధ్యక్షుడుగా వుంటారు.

చట్టంలో నిబంధనలను ఉల్లంఘించిన సమయాలను, ఇతరత్రా ఆదేశాలను అమలు జరపని సమయాలను బ్యాంకు వ్యాపారాన్ని స్వాధీనపరచుకొనడానికి వీలుగా బిల్లులో నిబంధనలుండగలవని ఆయన అన్నారు.

రిజర్వు బ్యాంకికి మరింత అధికారాలను దఖలుపరచే బిల్లును కొద్ది రోజులలో పార్లమెంటులో ప్రతిపాదించడం జరుగగలదు.

జాతీయ ప్రాధాన్యంగల రంగాలకు పరపతి పదుపాయాలను కల్పించడానికి వీలుగా జాతీయ పరపతి మండలి ఏర్పాటులోను, బ్యాంకులనిధానానికి సంబంధించిన యంత్రాంగంపై మరింత కంట్రోలు దృష్ట్యా బ్యాంకులపై ప్రభుత్వ యాజమాన్యం వుండాలనే లక్ష్యం వెరవేరగలదని శ్రీ దేశాయ్ తెలిపారు.

అయితే బ్యాంకుల పరపతి విధానంలో మార్పులు క్రమంగానేతప్ప రావలసి వుంటుందని శ్రీ దేశాయ్ హెచ్చరించారు.

"స్వల్పకాలిక దృష్టితో" పాటు బ్యాంకింగ్ వ్యవస్థను గురించి పరిశీలించేందుకు దీర్ఘకాలిక ప్రాతిపదికపై కమిషనన్‌ను నియమించడం జరగగలదని ఆయన అన్నారు.

ప్రాంతీయ బ్యాంకుల అభివృద్ధిలక్ష్యంగా భవిష్యత్తులో బ్యాంకింగ్ వ్యవస్థ రూపొందించేందుకు అనుగుణంగా చర్యలు గైకొనడం దీర్ఘకాలిక ఆశయంగా వుండవచ్చునని, అప్పుడు గ్రామీణ ప్రాంతాలలోను, చిన్న చిన్న పట్టణాలలోను పట్టి బ్యాంకులు పనులను సమీకరించి ఆ ప్రాంతంలోని వ్యాపారులను, వ్యవసాయదారుల అవసరాలమేరకు సహాయం చేయగలవని ఆయన అన్నారు.

విదేశీ బ్యాంకులను గురించి శ్రీ మురార్జీ దేశాయ్ ప్రస్తావించి, ఆ బ్యాంకులు ఇండియా నెలవల స్థాపించబడినవని, అందుచేత పూర్తిలాభం వినియోగించే బైధ్యన్ నియామకం, ప్రస్తుతం వున్న డైరెక్టర్లబోర్డును పునర్వ్యవస్థీకరించడం వంటి నిబంధనలు వాటికి వర్తించవని అన్నారు.

అయితే ప్రతి విదేశబ్యాంకులు భారతీయులతో సహా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, పరపతి విధానం విషయంలో భారతీయ బ్యాంకులవలే ఆ బ్యాంకులు కూడా వ్యవహరించాలని శ్రీ మురార్జీదేశాయ్ అన్నారు.

ప్రణాళికాబద్ధ వ్యవస్థలో ఆర్థికరంగంలోని ఉత్పత్తి భాగాలకు పరపతి సదుపాయం కల్పించడం బ్యాంకులపై ప్రభుత్వ యాజమాన్యం లక్ష్యమని ఉప ప్రధాని అన్నారు.

బ్యాంకుల జాతీయకరణ ప్రతిపాదనను శ్రీ దేశాయ్ తిరస్కరిస్తూ బ్యాంకులను స్వాధీన పరచుకొనడం వలన ఎరి పలనా సంబంధమైన వ్యవహారాలలో ప్రభుత్వం హెచ్చు భారాన్ని వహించవలసి వస్తుందని, కొన్ని పారిశ్రామిక గుత్తాధిపతులకు, బ్యాంకులకు మధ్యగల సంబంధాలను త్రుంచివేయడం ముందు అవసరమని ప్రభుత్వం భావించిందని ఆయన తెలిపారు.

పారిశ్రామిక, వాణిజ్య సంస్థల పట్ల బ్యాంకుల ఆసక్తి గట్టి వుండే విధానాన్ని మార్చడం అవసరమని ఆయన అన్నారు.

ఆర్థిక అభివృద్ధి క్రమానుగుణంగా బ్యాంకులు ఎంతవరకు కల్పించాలని ఆయన అన్నారు.

రిజర్వు బ్యాంకికి కొత్తగా దఖలుపరచే అధికారాలు "ప్రయోజనాత్మకంగా ఎంతవరకు నమ్మదగినంగా" వుండగలవని ఉప ప్రధాని తెలిపారు.

పూర్వకాలం నుండి వస్తున్నట్టు బ్యాంకికి డైరెక్షన్ నియమించడం, పారిశ్రామికవేత్తలు ఏమాత్రమేతో లేకుండా డైరెక్టర్ బోర్డు పునర్వ్యవస్థీకరణ నిబంధనలు వాటికలో 25 కోట రూపాయలకుపైగా డిపాజిట్లున్న బ్యాంకులకు వర్తిస్తుంది. క్రమంగా కొంత కాలం పదుపాత ఈ నిబంధనలను ఇతర బ్యాంకులకు కూడా వర్తింపచేస్తారు.

బ్యాంకుల డైరెక్టర్ బోర్డులలో వ్యక్తిగతాధికారులు లేకుండా చేయడం, సహకార రంగానికి సంబంధించిన ప్రతినిధులు, కార్మిక అభివృద్ధికి కోసం పనిచేసే వారిలోనుండి గలవారు సభ్యులుగా వుండగలరు.

బ్యాంకు డైరెక్టర్లుగా ఎవరినైనా నియమించే అధికారం రిజర్వుబ్యాంకికివుంటుంది కొన్ని సందర్భాలలో రిజర్వుబ్యాంకు ఇతర బ్యాంకుల డైరెక్టర్ బోర్డులు ఎరిగేలదుపై కూడా నియమించవచ్చును.

లోకంతీరు

"పీ పనే బాపుంది గురూ! హాయిగా హిందీ పరీక్షలు ప్యాసయ్యావు. సైన్ బోర్డులు రాసుకునే నా బతుకొచ్చు!"

అధికార భాషా సవరణ బిల్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— ప్రభుత్వం ఆమోదించే సవరణలను గురించి కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ చవన్ వివరించిన తరువాత, అధికార భాషా సవరణ బిల్లును లోకసభ పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశం ఆమోదించింది.

హిందీవాదులు కూడా ప్రభుత్వానికి సహకరించాలని పార్టీ సభ్యులు పిలుపునిచ్చారు.

పార్టీ సర్వసభ్య సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతవహించారు.

51 మంది ఎ. ఐ. సి. సి. డెలిగేట్ల జాబితా

తయారీకి శ్రీ లలిత్‌సేన్‌కు, ముఖ్యమంత్రికి అధికారమిస్తూ పి. సి. సి. తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ డిసెంబర్, 14—

జిల్లా కాంగ్రెసు నాయకులతోను, ఇతర కాంగ్రెసు నాయకులతోను సంప్రతించి 51 మంది ఎ. ఐ. సి. సి. డెలిగేట్ల జాబితాను రూపొందించడానికి ఎ. ఐ. సి. సి. పరిశీలకుడు శ్రీ లలిత్‌సేన్, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిలకు అధికారమిస్తూ ఒక తీర్మానాన్ని నేడు పి. సి. సి. ఏకగ్రీవంగా ఆమోదించింది.

శ్రీ పిడతల రంగారెడ్డి ఈ తీర్మానాన్ని ప్రతిపాదించగా శ్రీ పి. వి. రాజు బలపరచారు.

పంచ్చ ప్రయోజనాల కోసం తమ పిదేధానాలు విస్మరించినందుకు ఆంధ్ర కాంగ్రెసువాదులు గొప్ప తనాన్ని ఎ. ఐ. సి. సి. పరిశీలకుడు శ్రీ లలిత్‌సేన్ అభినందించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల తరువాత ఉత్పన్నమైనది ఎకగ్రీవ ఎన్నిక అని శ్రీ లలిత్‌సేన్ అన్నారు.

ఈ తీర్మానాన్ని సమావేశం ఆమోదించిన పిదప ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ, పంచ్చ ప్రయోజనాల కోసం అందరికీ సహకరించ గలనని హామీ నిచ్చారు.

పి. సి. సి. ప్రెసిడెంట్ శ్రీ కాశాని వెంకటరత్నం సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రదేశ్ టర్నింగ్ ఆఫీసర్ శ్రీ నందా నారాయణస్వామి సమావేశానికి హాజరుకాకపోవడం గమనార్హం.

సయోధ్య వర్ధంతారు, అధికార పక్షం వారు కూడా పూర్తి సంఖ్యలో సమావేశానికి హాజరయ్యారు.

రాష్ట్రంలో సుస్థిరమైన మంత్రివర్గం వుండడానికి సంస్థలో ఐక్యత చాలా అవసరమని శ్రీ పిడతల రంగారెడ్డి ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ పేర్కొన్నారు.

రాష్ట్రంలోని కాంగ్రెసు వాదులు ఏదో ఒక విషయంగా తమ పదేధానాలు విస్మరించి, పి. సి. సి. డెలిగేట్లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారని ఆయన అన్నారు. అయితే ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినందువల్ల, ఎన్నికైన వారందరూ పూర్తిగా అర్హులేనని భావించడం తగదని ఆయన అన్నారు.

అన్ని విధాలా యోగ్యతకల పదుపురిని ఎన్నిక చేయడం జరగలేదని, అయితే సీట్ల సంఖ్య చాలా పరిమితంగా వున్నందువల్ల, అభ్యర్థులను నిర్ణయించే విషయంలో అనేక

(మిగతా 4వ పేజీలో)

భూకంపం తెచ్చిన వైధవ్యం

కోయినానగర్, డిసెంబర్ 14— గత సోమవారం కోయినానగరిలో సంభవించిన భూకంపంవల్ల పట్టణంలో కొందరు మృత్యువుకు గురికాగా, మరికొందరు సర్వస్వం కోల్పోయారు. మొత్తంమీద అనేక మంది అనేక విధాల కష్టనష్టాలకు లోనయ్యారు.

అయితే అందరికంటె దురదృష్టవంతురాలు శ్రీమతి సోనార్ అనేవిడ వివాహిత. కనీసం ఒక్కవాటి దాంపత్య సుఖాన్ని కూడా చవిచూడకుండానే ఆమెకు వైధవ్యం సంప్రాప్తించింది.

శ్రీమతి సోనార్‌కు ఈ వేళ మూడవ తేదీన బాబూరావు సోనార్ అనే యువకునితో వివాహమైంది. డిసెంబర్ నవమ తేదీన ఆమె అత్తవారింటికి కాపురానికి వచ్చింది.

ఈ దుర్ఘటన సంభవించిన నాటి రాత్రి వివరించిన వర్ణనం కుదుస్తున్నందున బాబూరావు తన మిత్రులతో పాటు దేవాలయంలో నిద్రపోవలసి వచ్చింది.

తెల్లవారుజామున సంపుటిల్లిన మూకలవలన బాబూరావును బలియాంలోనే సమాధి చేసింది.

శ్రీ దినేశ్ సింగ్ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— ఆస్ట్రేలియా మహాపట్టణ గురించి వివరించడానికి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్‌లలో పర్యటించిన వాణిజ్య శాఖ మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ నేడు ఢిల్లీకి తిరిగి వచ్చారు.

రాజ్యసభ నుంచి రాజ్‌నారాయణ్ సస్పెన్షన్: సభాధ్యక్షురాలి ఆదేశాల ఉల్లంఘన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—

సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ రాజ్‌నారాయణ్‌ను రాజ్యసభ ప్రస్తుత సమావేశం నుంచి నేడు సస్పెండ్ చేయడం జరిగింది.

ఢిల్లీ కోర్టులో ఇద్దరు యు. పి. మంత్రులు పట్ల వ్యవహరించిన తీరుపై శ్రీ రాజ్‌నారాయణ్ సభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి వైలెట్ అల్వా హెచ్చరికలను నిర్లక్ష్యం చేస్తూ ప్రసంగం కొనసాగించారు.

దీనిపై సభానాయకుడు శ్రీ జె. ఎల్. హతీ శ్రీ రాజ్‌నారాయణ్‌ను రాజ్యసభ ప్రస్తుత సమావేశానికి హాజరుకారాదని సస్పెండ్ చేసే తీర్మానాన్ని ప్రతిపాదించగా, ప్రతిపక్ష పక్షాలు "మేము వ్యతిరేకిస్తాము" "మేము వ్యతిరేస్తాము" అంటూ విరవన తెలిపారు. తీర్మానం ఆమోదింపబడింది.

సస్పెండ్ చేసే తీర్మానం ఆమోదింపబడిన తరువాత కూడా శ్రీ రాజ్‌నారాయణ్ ప్రసంగం కొనసాగించారు.

భోజన విరామ సమయం వచ్చేవరకు కొద్ది నిమిషాలేవు శ్రీమతి అల్వా వేచి వుండి, అప్పుడు సభను భోజన విరామానికి వాయిదా వేశారు.

సస్పెన్షన్ ఉత్తర్వు ఉపసంహరణ

సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ రాజ్‌నారాయణ్‌ను రాజ్యసభ ప్రస్తుత సమావేశానికి హాజరు కాకుండా సస్పెండ్ చేస్తూ చేసిన ఉత్తర్వును డిప్యూటీ చైర్మన్ శ్రీమతి వైలెట్ అల్వా నేటి మధ్యాహ్నం ఉపసంహరించుకొన్నారు.

ఢిల్లీలో జనసంఘం ఎం. పి. అరెస్టు

ఇంగ్లీషు వ్యతిరేక ప్రదర్శనల సందర్భంగా

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— పార్లమెంటు భవనం వెలవల ఇంగ్లీషు వ్యతిరేక ప్రదర్శనలు జరిపినందుకు జనసంఘం ఎం. పి. శ్రీ రామ్‌గోపాల్ షాల్‌వాలే మరి అయిదుగురిని నేటి ఉదయం అరెస్టు చేశారు.

144 వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తూ నినాదాలు చేసినందుకు వారిని పోలీసులు అరెస్టు చేశారు.

ఆదికార భాషల సవరణ బిల్లును విరవనగా తాను ఈ చర్య గైకొన్నట్టు శ్రీ షాల్‌వాలే ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ బిల్లు దేశద్రోహకరమైనదని ఆయన అన్నారు.

లోకసభలో స్పీకర్ ప్రకటన

జనసంఘం సభ్యుడు శ్రీ రామ్‌గోపాల్ షాల్‌వాలేను పోలీసులు అరెస్టు చేసినట్టు స్పీకరు శ్రీ సంజీవరెడ్డి నేడు లోకసభలో ప్రకటించారు. ఆయనను ఎట్టి అభియోగం లేకుండా మేజిస్ట్రేటుముందు హాజరు పరచగలరని ఆయన చెప్పారు.

యు. పి. మంత్రుల పట్ల పోలీసుల ప్రవర్తన

పరిశీలనకు తాను ఉన్నతాధికారులను కోరినట్టు లోకసభలో శ్రీ చవన్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—

న్యూఢిల్లీ మేజిస్ట్రేటు కోర్టు ఆవరణలో ఇద్దరు ఉత్తర ప్రదేశ్ మంత్రులపట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించారనే ఆరోపణపై న్యాయవిచారణ జరిపించాలనే విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ హోంమంత్రి శ్రీ చవాన్, ఈ సంఘటనపై ధర్మాప్తు జరపవలసిందిగా తాను ఢిల్లీ ఉన్నతాధికారులను కోరానని నేడు లోకసభలో తెలియజేశారు.

రాజ్యసభలో వి. ఎస్. ఎస్. పి. పక్ష నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్ ఇ టివల్ల అ మంత్రులను తాను కలుసుకొని, జరిగిన సంగతేమిటో వారి నోటా కూడా వినడం జరిగిందని శ్రీ చవాన్ తెలియజేశారు.

అధికారవర్గం ద్వారా కూడా తాను ఆ సంఘటనలను సంకలనించిన కొన్ని వాస్తవాలను తెలుసుకొన్నానని, మరికొన్ని వివరాలకోసం ఎదురు చూస్తున్నానని మంత్రి తెలియజేశారు.

శ్రీరామ్‌సేవక్ యాదవ్ పదితరుణ ప్రదేశ్ పెట్టిన వాదాన తీర్మానాన్ని చేపట్టడానికి ముందే ఈ సమస్య సభలో ప్రస్తావనకు వచ్చింది

మిత్రవాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. ఎమ్ దెసాయ్, జనసంఘం సభ్యుడు శ్రీ ఎ. వి. వాజపాయి దీనిపై సమగ్రంగా ఉత్తర్వు జరగాలని విజ్ఞప్తి చేశారు.

అంత స్పీకర్ మాట్లాడుతూ ఈ విషయంపై తమకు అభిప్రాయ తీర్మానాలు, వాయిదా తీర్మానాలు, అవ్యవధి తీర్మానాలు అనేకం వచ్చాయని, సభా కార్యక్రమాల పలహా సంఘంలో సంప్రతించిన పిమ్మట ఈ విషయాన్ని శ్రీ చవాన్‌కు విజ్ఞప్తిచేశారు.

తమను కోర్టులో రక్షించినట్టు యు. పి. మంత్రుల ఆరోపణ

కేంద్ర హోం మంత్రి శ్రీ చవాన్, వారి మొన్న ఇక్కడి కోర్టులో ఇద్దరు ఉత్తరప్రదేశ్ మంత్రులను ఇబ్బందులకు గురిచేయడం జరిగినందుకు అసంతృప్తి చెందిన యు. పి. మంత్రులను కలుసుకొన్నారు.

రాజాపు ఉప చిమిషాలపాటు వారిమధ్య సంభాషణలు జరిగాయి. ఎస్. ఎస్. పి నాయకులు శ్రీ రాజనారాయణ్, శ్రీ రామ్ సేవక్ యాదవ్‌లు కూడా ఈ సంప్రతింపుల సందర్భంలో హాజరైనారు.

కొద్దిలోపల తమను "అనాగరికంగా" ఈడ్చినట్టు యు. పి మంత్రులు శ్రీ చవాన్‌తో చెప్పారని తెలుస్తున్నది.

ప్రదేశ్ [illegible] ఈ విధంగా రాజకీయ ప్రతీకారం వ్యవహరించి వుండలేదని వారు అన్నారట.

తగు చర్యలు జరిపి, బాధ్యులైన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవలసిందిగా శ్రీ చవాన్‌కు విజ్ఞప్తిచేశారు.

గ్రీస రాజు రోమ్ పలాయనం

సైనిక ప్రభుత్వంపై తిరుగుబాటు పూర్తిగా అణచివేయబడినట్టు ఏథెన్సు రేడియో వెల్లడి

రాజ్యాధినేతగా జనరల్ జొయుటాకిస్ ప్రమాణస్వీకారం: పపాడోపిలస్ నాయకత్వాన కొత్త మంత్రివర్గం ఏర్పాటు

ఏథెన్సు, డిసెంబర్ 14—

గ్రీస్ సైనిక నియంతృత్వానికి వ్యతిరేకంగా రాజు కాన్‌స్టాంటైన్ నాయకత్వాన జరిగిన సైనిక తిరుగుబాటును అణచివేసినట్టు ప్రభుత్వ రేడియో ప్రకటించింది.

రాజు కాన్‌స్టాంటైన్ దేశంవదిలి పారిపోయినట్టు కూడా ఆ రేడియో తెలియజేసింది.

(రోమ్ కాన్‌స్టాంటైన్, ఆయన కుటుంబ సభ్యులు, ప్రధాని కొలియాసి నేటి ఉదయం విమానంలో రోమ్ వచ్చారు.

వారు రోమ్‌నుండి కిలోమీటర్ల దూరంలోవున్న కొలిమాసిం ప్రదేశం ఉదయం 9-15 గంటలకు దిగారు. 35 నిమిషాల తర్వాత రాజు భార్యతోనూ, రెండు కార్లలో ఎక్కడికో వెళ్ళిపోయారు.

గ్రీస్ రాజు ప్రస్తుతం దేశంలోని ఎవ్రిత్తి ప్రదేశానికి వెళ్ళి ప్రకటన చేయగలడు. ఎథెన్సు ప్రదేశంలో వుంటూండగా లేక స్వదేశం విడిచిపోవాలా అన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పలేదు. ఈ [illegible] తాను త్వరలో ఒక ప్రకటన చేయగలనని ఆయన చెప్పారు.

ఆయనతోపాటు ఆయన కుమార్తె అన్నా, భార్య అనెమరీ, అల్లి ఫ్రెడెరికా, వారు ఇరోని, ఒక పసివాడు.

గ్రీస్ ప్రభుత్వం ప్రకటన

గ్రీస్ పూర్తిగా తన అధీనంలో కలదని ప్రభుత్వం అధికారంలో వున్నదని సైనిక నియంత్రణ ప్రకటించింది. ప్రభుత్వాన్ని పూర్తి తిరుగుబాటులో పాల్గొన్న ముగ్గురు సైనికాధికారులు ప్రభుత్వానికి లొంగిపోయారని రక్తపాతం జరగలేదని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

ఎక్కడ పెద్దదైన ప్రతిఘటన లేదని అయన చెప్పారు.

ప్రధానమంత్రి కానాస్టాంటైన్ రాజధానిలో ఆయన ప్రభుత్వం పదవి రద్దు చేసింది.

ప్రస్తుతం గ్రీస్ అనేకగా ప్రధాన నగరాలలో జొయుటాకిస్ వ్యవహరిస్తున్నాడు.

రాజ్యాధినేతగా జొయుటాకిస్ ప్రమాణం

గ్రీస్ రాజ్యాధినేతగా జనరల్ జొయుటాకిస్ ప్రమాణస్వీకారం చేసినట్టు ఏథెన్స్ రేడియో ప్రకటించింది.

జర్మనీ జార్జి పపాడోపిలస్ నాయకత్వాన కొత్త మంత్రివర్గంకూడా ప్రమాణస్వీకారం చేసినట్టు రేడియో వెల్లడించింది.

పపాడోపిలస్ రేడియో ఈ ప్రమాణస్వీకారాన్ని ప్రకటించింది.

ప్రభుత్వం పతనమైనట్టు ఏథెన్స్ రేడియో ప్రకటించింది. ఆ రేడియో అంతకు ముందే నివారాలు అందచేయలేదు.

గ్రీస్ సైనికాధికారుల అరెస్టు

పలువురికాలో మూడవ సైనిక పటాలం కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ జార్జి పెరిడిస్‌ను గ్రీస్ ప్రభుత్వం అరెస్టు చేసినట్టు ఏథెన్స్ వార్తాసంస్థ తెలియజేసింది.

2వ పదాతి పటాలం అధికారి బ్రిగేడియర్ జి. పపాడోపిలస్, బ్రిగేడియర్ ఎం. పపాడోపిలస్‌ను కూడా అరెస్టు చేసినట్టు ప్రభుత్వ ప్రకటన పలియజేసింది.

ఈ ముగ్గురు ఉద్యోగులు దేశ విద్రోహులుగా పోయినారని ఆ ప్రకటన పేర్కొనింది.

తిరుగుబాటులో పాల్గొన్నవారికి క్షమాభిక్ష

పదుపత్యాన్ని పాల్పడినవారికి జరిగిన తిరుగుబాటులో పాల్గొన్నవారికి ఉమ్మడిగల సైనిక ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ప్రభుత్వంపై తిరుగుబాటులో పాల్గొన్న ముగ్గురు సైనికాధికారులు ప్రభుత్వానికి లొంగిపోయారని రక్తపాతం జరగలేదని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

ఎక్కడ పెద్దదైన ప్రతిఘటన లేదని అయన చెప్పారు.

ప్రధానమంత్రి కానాస్టాంటైన్ రాజధానిలో ఆయన ప్రభుత్వం పదవి రద్దు చేసింది.

ప్రస్తుతం గ్రీస్ అనేకగా ప్రధాన నగరాలలో జొయుటాకిస్ వ్యవహరిస్తున్నాడు.

రాజ్యాధినేతగా జొయుటాకిస్ ప్రమాణం

గ్రీస్ రాజ్యాధినేతగా జనరల్ జొయుటాకిస్ ప్రమాణస్వీకారం చేసినట్టు ఏథెన్స్ రేడియో ప్రకటించింది.

జర్మనీ జార్జి పపాడోపిలస్ నాయకత్వాన కొత్త మంత్రివర్గంకూడా ప్రమాణస్వీకారం చేసినట్టు రేడియో వెల్లడించింది.

పపాడోపిలస్ రేడియో ఈ ప్రమాణస్వీకారాన్ని

అధికార భాషల సవరణ బిల్లు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్థన

హైదరాబాద్, డిసెంబర్ 14— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్రిభాషా సూత్రాన్ని ఆమోదించినదని, పార్లమెంటు ముందు ప్రస్తుతంవున్న భాషాబిలును పూర్తిగా బలపరచగలమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ సమావేశంలో చెప్పారు.

కోయినా భూకంపం బాధితులపట్ల లెజిస్లేటర్ పార్టీ విచారం వెలిబుచ్చింది.

ఆంధ్రప్రదేశ్ మాస్టర్ మిక్సింగ్ సంస్థలు మరియు ఫిరి టైజర్ డీలర్స్ అసోసియేషన్ మీటింగ్ నోటీసు

పై సదస్సు నిర్వహించిన సంఘం ద్వితీయ సర్వసభ్య సమావేశం విజయవాడవద్ద [illegible] మిల్లర్స్ అసోసియేషన్ హాలులో 17.12.1967 వ తేదీ 10 గంటల నుండి [illegible] గంటల వరకు జరుగుతుంది. మాస్టర్ మిక్సింగ్ సంస్థలు, హోల్‌సేల్ & రిటైల్ వర్తకులు మరియు ఫిరి టైజర్ డీలర్లు అందరూ ఈ సమావేశానికి తప్పక హాజరవవలసిందిగా కోరబడుచున్నారు. హోల్‌సేల్ & రిటైల్ డీలర్ల వ్యక్తిగత చిరునామా లిస్టు మాకు అత్యవసరమవుచున్నది దీనిని అత్యంతసంగా ఎంపికచేసి సమావేశంలో పాల్గొనేలాగా వారిని కోరడమయినది.

సి. బాలిరెడ్డి,
ప్రెసిడెంట్.

1967 డిసెంబర్ 15 శుక్రవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
మార్గశిర శుద్ధ చతుర్దశి
దశమి: తె॥ 3.40 కృత్తిక: సా॥ 11.34
వర్జ్యం: తె॥ 6.01 నుంచి

1967 డిసెంబర్ 16 శనివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
మార్గశిర పూర్ణిమ
పూర్ణిమ: తె॥ 5.09 రోహిణి: సా॥ 2.45
శే వర్జ్యం: ఉ॥ 7.46 వరకు
,, రా॥ 8.46 నుంచి 10.29 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ముదావహం

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం బుధవారంనాడు సమావేశమై కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు చేసింది. వీటిలో దుర్భిక్ష ప్రాంతాలలో జరగవలసిన సహాయ కార్యక్రమాలకు సంబంధించినవి కూడా వున్నాయి. ఆలస్యంగా జరిగినప్పటికీ, జరిగిన మేరకు ఇవి ముదావహమైనవే.

కొన్ని నెలలుగా ఆంధ్రప్రదేశ్‌లో పెక్కు ప్రాంతాలు అనావృష్టివల్ల దుర్భిక్షానికి లోనైనాయి. అనంతపురం, చిత్తూరు వంటి జిల్లాలే కాకుండా, కోస్తా జిల్లాలు కూడా — ఉత్తరాన శ్రీకాకుళం నుంచి దక్షిణాన నెల్లూరువరకు — దుర్భిక్ష బాధను అనుభవించాయి. సాధారణంగా మిగులు జిల్లాలైన తూర్పు, పశ్చిమ, కృష్ణా జిల్లాలకు కూడా ఈ బాధ తప్పలేదు. ఈ అన్ని జిల్లాలలోను పెట్ట ప్రాంతాలుండడంచేత అక్కడ ముఖ్యంగా దుర్భిక్షం కేంద్రీకృతమైంది. వేసిన పెరు మొలకల మాడిపోవడం అటుంచి త్రాగే నీటికి, పశుగ్రాసానికి కూడా ఎద్దడి ఏర్పడింది. పెట్ట పెట్ట బావులకు వాళనమైపోయాయి.

కలెక్టర్లు, తదితర ఉన్నతాధికారులు నివేదికలు తయారుచేయడం, శాసన సభ్యులు మొదలైనవారు విజ్ఞప్తులు చేయడం జరిగినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం తొందరగా కదిలి రాలేదు. చివరికి తీరుబడి చేసుకుని, ఇప్పటికి ఈ సమస్యను పాకల్యంగా పరిశీలించడం, కొన్ని నిర్ణయాలకు రావడం జరిగింది.

నాలుగు అణాలు, అంతకు లోపు పండిన తూములకు పూర్తి శిస్తు రెమిషన్ ఇవ్వడానికి, ఆరణాల వరకు పండినవాటికి సగం శిస్తును మాఫీ చేయడానికి, ఆ యా ప్రాంతాలలో శిస్తు బకాయిల వసూళ్లను వాయిదా వేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. మొత్తం ఈ విధంగా రెండు కోట్ల రూపాయల మేరకు రైతులకు సదుపాయం కలుగుతుంది. ఇదికాక మరొక రెండు కోట్ల మేరకు తనఖా బ్యాంకుల ద్వారా ఋణ సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

ఇవి ఒక ఎత్తు కాగా, దుర్భిక్ష ప్రాంతాలలో కరవు పనులను ప్రారంభించడానికి కూడా ప్రభుత్వం నిధులను విడుదలచేయడం మరొక ఎత్తు. పంచాయతీరాజ్ శాఖ నిధులు, చక్కెర ఫ్యాక్టరీ లున్నచోట్ల చక్కెర ఫ్యాక్టరీల వెస్సు నిధులు మొదలైనవాటితో బావుల త్రవ్వకం వంటి పనులను నిర్వహిస్తారు. రెవెన్యూ బోర్డు ద్వారా 33 లక్షల రూపాయల ధనాన్ని కూడా ఇందుకోసం వెచ్చించడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

అంకెలలో చూసే పెద్ద మొత్తాలలో ప్రభుత్వం సహాయం నిర్వహిస్తున్నట్లు కనబడినా, దుర్భిక్ష తీవ్రతనుబట్టి ఈ సహాయం చాలుతుందా. అది ఎంతవరకు సద్వినియోగం కాగలదు అన్నది కూడా చూడాలి. అవసరమైతే ఇంకా ఎక్కువ సహాయ నిధుల విడుదలకు కూడా ప్రభుత్వం సిద్ధం కావాలి.

ఇటీవల తుపాను పుణ్యమా అని వానలు బాగా కురిశాయి. అందువల్ల దుర్భిక్ష ప్రాంతాలలో కూడా పెక్కుచోట్ల పరిస్థితి కొంతవరకు మెరుగుపడినట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా మంచినీటి సమస్య తీరింది దీన్ని గుర్తిస్తూ మెల్లగా భావించాలి.

పంటలు కోల్పోవడం ద్వారా ప్రజలకు కొన్ని కోట్లు, శిస్తు రెమిషన్, సహాయ కార్యక్రమాలు మొదలైనవాటి ద్వారా ప్రభుత్వానికి కొన్ని కోట్లు ఆదాయం నష్టమవుతున్నది. ఏదో ఒకవేదాది కాదు; చాలా తరచుగా జరుగుతున్నది ఒక ఏడాది అనావృష్టివల్ల పంటలు పాడైతే మరొక ఏడాది అతివృష్టివల్ల పాడౌతున్నాయి. దానితో, దీనితో ప్రభుత్వానికి, ప్రజలకు కూడా అపారి నష్టం వాటిలుతున్నది. ఈ సమస్యను దీర్ఘకాలిక దృష్టితో పరిశీలించకపోవడం మన ప్రభుత్వం చేస్తున్న పెద్ద పొరపాటని చెప్పక తప్పదు. అనావృష్టి నుంచి రక్షణగా ఎక్కడికక్కడ చిన్నతరహా నీటి వనరులను కల్పించడం, అతివృష్టినుంచి రక్షణగా మురుగు పారుదల సౌకర్యాలను కల్పించడం ప్రభుత్వం భారీఎత్తున శాశ్వత ప్రాతిపదికపై చేపట్టనంత కాలం ఈ తిప్పలు మనకు తప్పవు.

విదేశ ధన నిధులు

కడచిన జనరల్ ఎన్నికలలో వివిధ రాజకీయ పక్షాలకు విదేశ ధన నిధులు మంచినీళ్లవలె ప్రవహించాయా?

ఈ విషయం కొంత కాలంగా తర్జన భర్జనలకు, ఆరోపణలకు, ప్రత్యారోపణలకు కారణమౌతున్నది. పార్లమెంటులో ఆరేడు నెలలుగా ఇది పలుసార్లు వాదోపవాదాలకు కారణమైంది. ఆ యా పార్టీలు ఒకదానిపై ఒకటి ఆరోపణలు చేసుకొనడం తప్పితే నిజానిజాలు మాత్రం ఇంతవరకు తెలియరాలేదు.

హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ బుధవారంనాడు ఈ విషయమై రాజ్యసభలో ఒక ప్రకటన చేశారు. కడచిన ఎన్నికలలో విదేశ ధనం వినియోగమైనట్లు విశ్వసించడానికి తగు ఆధారాలున్నాయని ఆయన తెలియజేశారు.

ఈ విషయమై దర్యాప్తు చేసిన కేంద్ర దారశాఖ (సి. ఐ. బి.) ప్రభుత్వానికి కొక నివేదిక సమర్పించి చాలా నెలలైంది. ఆ నివేదిక ప్రభుత్వం పరిశీలనలో వున్నట్లు శ్రీ చవాన్ కొన్ని నెలలుగా చెబుతున్నారు. అయితే, అందులో ఏమి వున్నదో వెల్లడి కాలేదు. ఆ కారణం వల్ల వేర్వేరు పార్టీలు చేసే పరస్పర ఆరోపణలు, వాటిని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం చేసే ప్రకటనలు ప్రజల అనుమానాలను ఇంకా వృద్ధిచేస్తున్నాయి తప్ప అసలు విషయాలు తెలియడం లేదు.

మొన్న శ్రీ చవాన్ చేసిన ప్రకటన సయితం ఈ కోవకు చెందినదే. ఎన్నికలలో విదేశ ధనం వినియోగపడినట్లు తప్పితే, ఏ విధంగా వినియోగపడింది ఆయన చెప్పలేదు. ఏయే దేశాల నుంచి, సంస్థల నుంచి ధనం ఏయే పార్టీలకు అందింది ఆయన తెలియజేయలేదు. సోవియెట్ పత్రికలో అమెరికన్ మాజీ గూఢచారి జాన్ స్మిత్ వ్రాసిన వ్రాతలు అద్భుతకల్పనలుగా కొట్టివేశారు. బ్రిటిష్ హైకమిషనరు పేరుమీద బయటికి పొక్కిన టెలిగ్రామును కూడా ఆయన నిజమైనది కాదని త్రోసివేశారు. మిగిలిన ఆరోపణలకు రుజువు లేదని, కనుక వాటిని గురించిన సి. ఐ. బి. నివేదిక సమాచారం వెల్లడించడం తగదని ఆయన చెప్పారు.

ఏమైనా, ఇదంతా తీవ్రాందోళన కలిగించే విషయమే. పార్లమెంటులో పరస్పరారోపణల సందర్భంలో వివిధ రాజకీయ పక్షాల పేర్లేకాక, ఆయా పార్టీల ప్రముఖ నాయకుల పేర్లు కూడా వినపడ్డాయి. ఇవి నిజం కావచ్చు, కాకపోవచ్చు. కాని, అటి ఆరోపణలకు ఆస్కారం కలగడమే ఎంతైనా విచారించదగిన విషయం.

మొత్తంపై విదేశాల జోక్యం మన దేశంలో అధికమవుతున్నదనేది నిర్వివాదంగా కనబడుతున్నది. రాజకీయంగానే కాక, విద్యా, సాంస్కృతిక రంగాలలో కూడా విదేశాల ప్రభావం ధనరూపంలో, తదితర రూపాలలో పడుతున్నది. చైనా అనుకూల వర్గం ఒకటి మన దేశంలో బహిరంగంగానే పనిచేస్తున్నది. ఆ వర్గం సాయుధ విప్లవాన్ని ధ్యేయంగా పెట్టుకుని దేశద్రోహకరంగా వ్యవహరిస్తున్నది. అదేవిధంగా అమెరికన్ గూఢచారి సంస్థ కార్యకలాపాల గురించి వచ్చిన ఆరోపణలు కూడా త్రోసివేయదగినవి కావు. వాటిలో చాలా భాగం అమెరికన్ పత్రికలే స్వయంగా వెల్లడించాయి.

ఏమైనా, కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రమైనదిగా పరిగణించి, ఇతర దేశాల జోక్యాన్ని, గూఢచారి చర్యలను అరికట్టడానికి తగు జాగ్రత్తలు గైకొనడం అవసరం.

యు. పి. మంత్రివర్గంలో మరొక మలుపు:
ఉపఎన్నికలో ఎస్. ఎస్. పి. తో జనసంఘం పోటీ

ఉత్తరప్రదేశ్‌లోని ఏడుపార్టీల సంయుక్త విధాయక సంఘానికి మిశ్రమ మంత్రివర్గం తిరిగి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ఈసారి మిశ్రమ మంత్రివర్గంలో ప్రధాన భాగస్వామి అయిన జనసంఘ్ దూరుటంగా ప్రవర్తిస్తున్నది.

భూమిశిస్తు రద్దు విషయంలో రూపొందించబడిన సంయుక్త కార్యక్రమానికి జనసంఘం మొదటి అంగీకరించినప్పటికీ, భూమిశిస్తును పూర్తిగా రద్దు చేయడానికి అది అంగీకరించడంలేదు. అయితే ఈ అంశం ఎస్. ఎస్. పి. కమ్యూనిస్టులకు చాలా ముఖ్యం. ఈ విషయాన్ని జనసంఘం నాయకులు దాటడంలేదు. భూమిశిస్తును పూర్తిగా రద్దుచేయాలని వామపక్షాలు కోరుతుండగా, అశిస్తు వుండాలని జనసంఘం అంటున్నది.

ఎస్. ఎస్. పి. కమ్యూనిస్టుల ఉన్నతిలో పడవలదని వ్యవసాయదారులను హెచ్చరిస్తున్న కరపత్రాలు పేడు యు. పి. లోని గ్రామాలలో కోకొల్లలుగా కానవస్తాయి.

"భూమి శిస్తును రద్దుచేయడం ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుంది. అది మొత్తం భూమి జాతీయకరణకు నాంది మాత్రమే. మీరు కనుక శిస్తును చెల్లించకపోతే, భూమిపై మీ యజమాన్యాన్ని కరూపించే నాణ్యవారాలు వుంది"వని ఈ కరపత్రాలలో పేర్కొనబడుతున్నది.

పోతే, ఈ నవంబరులో జరిగే బహ్రైచ్ ఉపఎన్నిక పట్ల జనసంఘం అనుసరించే వైఖరి మిశ్రమ మంత్రివర్గంలోని వామపక్షాలను కలవరపరచున్నది. దిబారియా జిల్లాలోని ఈ స్థానాన్ని మొన్నటి జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు నుంచి ఎస్. ఎస్. పి. గెలుచుకున్నది.

ఈ జిల్లా ఒకప్పుడు శ్రీ జెండాసింగ్ నాయకత్వం కింద ఎస్. ఎస్. పి. కి పెట్టని కోటగా వుండేది. అయిన కాంగ్రెసులో చీలికలు వచ్చాక ఆ జిల్లాలో ఎస్. ఎస్. పి. ప్రముఖులు పన్నగిల్లింది. ఈ పిలును కాంగ్రెసు గెలుచుకుంది. తరువాత దాన్ని ఎస్. ఎస్. పి. గెలుచుకుంది.

మొన్నటి ఎన్నికలలో తాము చేసిన విజ్ఞాపనల వల్ల ప్రయోజనం లేదని ఇప్పుడు వామపక్షవాదులు తెలుసుకున్నారు. అందువల్ల, భూమిశిస్తు రద్దును గురించి వారు గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా ప్రచారం చేయడం లేదు. అందువల్ల, వారు దాన్ని ఎక్కువగా పట్టణ ప్రాంతాలలో ప్రచారం

ఉత్తరప్రదేశ్ లేఖ

చేస్తున్నారు. ఈ బహిరంగ సభలు పురస్కరించుకుని ఎస్. ఎస్. పి. వైఖరిని గురించి గ్రామీణ ప్రజలలో జనసంఘం భయాందోళనలను కలిగిస్తున్నది.

తమాషా ఏమంటే, ఈ నవ ఎన్నికలలో ప్రభుత్వంలోని మంత్రులు పేరెత్తి అభ్యర్థుల తరపున ప్రచారం చేస్తున్నారు. రాజకీయ కారణం కొనసాగుతున్న ఈ పోటీలో బాధపడుతున్నది. ప్రభుత్వోద్యోగులు ఒక మంత్రి తన యోజకవర్గానికి వచ్చినప్పుడు ఆయన చేసే పర్యటనకు ఎన్నికల ప్రచారానికి ఉద్యోగులు ఏర్పాట్లు చేయవలసి వస్తున్నది.

ఉపఎన్నిక జరిగే ఏ నియోజకవర్గాన్ని సందర్శించవలసిన ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ ఉగ్రసేన ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌కు కష్టాన్ని చేశారు. మంత్రివర్గంలోని విధ పక్షాలు అనుసరించవలసిన ప్రవర్తన నియమావళి సంయుక్త విధాయక్‌దళ్‌కు చెందిన సమ్మేళన సంఘం దుపొందించింది. ఈ ఉపఎన్నికవల్ల ఆ నియమావళి గాలికి ఎగిరిపోయింది. తమ మంత్రివర్గ సహాధికులను వ్యతిరేకంగా ప్రచారం చేయుగిలనవి రు నియమావళి పరిశీలిస్తున్నది.

మిశ్రమ మంత్రివర్గం చీలిపోతున్నదని ఆహార మంత్రి శ్రీ దూర్గాదేరాయ్ మీడియాకమ్యూనికేషన్స్ ఇదివరకే చెప్పారు. ఈయన మొన్న మంత్రివర్గం నుంచి రాజీనామా చేశారు.

మంత్రివర్గంలోని ఇతర పక్షాలు చేస్తున్న వాదన నిత్యదూరమని పరిగణించే మిశ్రమం భూమిశిస్తుపై ఈ ఉప ఎన్నికలలో ప్రజాభిప్రాయం ఎన్నికం కావాలని జనసంఘం పట్టబడుతున్నది.

పోతే, ధాన్యసేకరణ విషయంలోకూడా ప్రజాభిప్రాయం తెలుసుకొనడం అవసరమని జనసంఘం కోడుతున్నది. వ్యాపారస్తులనుంచి ధాన్యసేకరణ జరగాలని జనసంఘం కోరుతుండగా, రైతులనుంచి నేరుగా ధాన్యసేకరణ జరగాలని వామపక్షాలు కోరుతున్నాయి. ఇందుకుసూత్రప్రాయంగా మంత్రివర్గం అంగీకారంచేయడం జరిగింది. కాని వ్యాపారస్తులకు ధాన్యాన్ని అమ్ముకునే స్వేచ్ఛవుంటుంది. అది రైతులకు ప్రయోజనకరం. ఎందువల్లనంటే వ్యాపారస్తులు ఎంతదిరి అయినా నొక్కుటారు. ప్రభుత్వసేకరణ ధాన్యసేకరణచేస్తే, దరిలా సంభవించిపోతాయి. కాగా, ఎన్నికల ప్రచారంలో వామపక్షాల వాదం కంటె జనసంఘంవాదమే ప్రజలను ఆకర్షించడం సహజం.

అందువల్ల, బహ్రైచ్ ఉప ఎన్నికలో అన్ని పార్టీలకు "పరిస్థితి"గా పరిణమించింది. మంత్రివర్గంలోని వివిధ పక్షాల మధ్య సైద్ధాంతిక విభేదాలు పెడగుతున్నందున అది తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది.

విదేశాలకు అమెరికా సహాయం

231.5 కోట్ల డాలర్లు వుండాలని కాంగ్రెసు ఉపసంఘం నిర్ణయం

వాషింగ్టన్, డిసెంబర్ 14— ఈ ఏడాది విదేశాలకు అమెరికా ఆర్థిక సహాయం 231.5 కోట్ల డాలర్లుగా వుండాలని కాంగ్రెసు ఉపసంఘం నిర్ణయించింది.

అమెరికా ఆర్థిక విదేశ సహాయానికి ఇంత తక్కువ మొత్తాన్ని ఎన్నడూ కేటాయించలేదు.

జెట్ విమానాలు, రాకెట్లపై అయిదాలం వర్తమాన దేశాలు పక్షపాతం అధికారాన్ని త్యాగానికి ఇవ్వాలని అడుగుతాయి.

విదేశీ సహాయానికి 320 కోట్ల డాలర్ల మేరకు కేటాయించాలని ప్రెసిడెంటు జాన్సన్ ముందుగా సూచించారు. అయితే దానిపై కొన్ని మార్పులు అమెరికన్ కాంగ్రెసులో తీవ్ర వాదోపవాదాలు జరుగుతున్నవి.

ఈ బిల్లును సెనేట్, ప్రతినిధుల సభ ఆమోదించాలి. ఆపిమీద అనేకమంది ఆర్థికాలాటన, అమెరికా పౌరుల ఇచ్చే అభివృద్ధి ఋణాలలో కోత సంభవించవచ్చు.

విదేశాలకు ఆర్థిక సహాయం క్రింద 101.5 కోట్ల డాలర్లు, ఆయుధ సహాయం క్రింద 40 కోట్ల డాలర్లు ఇవ్వాలని అమెరికా కాంగ్రెసు ఉపసంఘం నిర్ణయించింది.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై డిసెంబర్ 11 వ తేదీన మాట్లాడుతూ, యాత్రా సంస్థలు కేంద్రం నిరోధం లేకుండా అయినప్పటికీ ప్రజల సొమ్ము ఎన్నడూ కేటాయించలేదు.

వార్తలలోనివ్యక్తి

బీహార్ కొత్త గవర్నర్

శ్రీ నిత్యానంద కనుంగో

మైసూరు బీహార్ గవర్నరుగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ నిత్యానంద కనుంగో ఇదివరకు పెద్దగా వార్తలలోకి ఎక్కకపోయినా, ఇక పుమ్మటంగా వార్తలను సృష్టించగలరని అనిపించవచ్చు.

ఆయన బీహార్ గవర్నర్ కావడం అక్కడి ప్రస్తుత మంత్రివర్గానికి కొత్తగా ఉన్నట్టుగా లేదు. "మా కొత్త కనుంగో" అంటూ ప్రస్తుత మంత్రివర్గం ఎంతగా అందోళన చేసినా, ఆయనను కేంద్రం ఆ రాష్ట్రానికి పంపింది. శ్రీ కనుంగో పాట్నా వచ్చిన తర్వాత ఆయనకు స్వాగతమివ్వడానికి మంత్రులు విచ్చేయించారు కూడా. చివరికి ఒక్క ముఖ్యమంత్రి మాత్రం ఆయనకు స్వాగతమివ్వాలని నిశ్చయించారు.

శ్రీ కనుంగోకు ముందు బీహార్ గవర్నరుగావున్న శ్రీ అనంతశయనం అయ్యంగార్ నిష్పక్షికంగా వ్యవహరిస్తున్నారని, అందువల్లనే ఆయన స్థానంలో శ్రీ కనుంగోను నియమించారని ప్రస్తుత వరాల ఆరోపణ. ఇలాంటి పరిస్థితిలో శ్రీ కనుంగో మార్గం ఎంత కంటకావృతమో దీనిహించుకోవచ్చు.

కాగా, కాంగ్రెసువాదులు ఆయన పట్ల పశ్చిమ బెంగాల్ గవర్నర్ ధర్మవీర్ అనుసరించినట్లు అనుసరించగలరని ఆశిస్తున్నారు. అలా జరిగితే, తీవ్ర ఎదురుదాడులు ఏర్పడగలవని ముఖ్యమంత్రి శ్రీ సిన్హా హెచ్చరిస్తున్నారు.

శ్రీ కనుంగో ఇంత వరకు నిమ్నకులపరిశోధనలు, తనపని తాను చేసుకుపోతూ వుండడంవల్ల వార్తలను సృష్టించలేదు. 1965 లో ఆయన గుజరాత్ గవర్నర్‌గా నియమించబడే వరకు ఆయన కేంద్రంలో పౌర విమానయాన శాఖ మంత్రి.

పెన్షనైర్ నిదారణ సంఘం చైర్మన్‌గా ఆయన పనిచేసిన నివేదిక శ్రీ నెహ్రూను ఆకర్షించగా, అందుకు ప్రతిఫలం ఆయనకు కేంద్రంలో వాణిజ్య శాఖ ఉప మంత్రి పదవి లభించింది. 1954 నుంచి ఆయన కేంద్రంలో మంత్రిగా వుంటూ వచ్చారు.

లోకసభలో తమ ప్రశ్నలకు ఆయన ఇచ్చిన జవాబులు మొరటుగా ఉన్నవని ప్రతిపక్ష సభ్యులు ఫిర్యాదు చేసేవారు. ఒక్కొక్కసారి వారు ఆయనను అవమానపట్టించేవారు కూడా.

శ్రీ కనుంగో ఒరిస్సాలోని ప్రభుత్వోద్యోగుల కుటుంబంలో జన్మించారు. ఆయన పదవ సంవత్సరంగల సమ్మెలో కలకత్తాలో జరిగిన కాంగ్రెసు మహాసభకు వెళ్ళగా, ఆ జాతీయ సంస్థకే ప్రభావితులైనారు. అయితే, ఆయనను తండ్రి సైనిక కళాశాలకు పంపారు.

రాజకీయ జీవితంపైనే కనుక వున్న కనుంగోకు ఆ జీవితం సర్వస్వ. రాజకీయ పేత్తలకు అనుకూలైన న్యాయవాద వృత్తిపై మోజుపడి, లా డిగ్రీ సంపాదించాడు.

1931 లో సహాయనిరాకరణోద్యమంలో చేరిన శ్రీ కనుంగో 1937 లో ఒరిస్సాలో శ్రీ విశ్వనాథదాస మంత్రివర్గంలో హోం మంత్రి అయ్యారు. ఆ తర్వాత 1946 లో శ్రీ హరేకృష్ణ మహతాబ్ మంత్రివర్గంలో కూడా ఆయన పనిచేశారు.

శ్రీ కనుంగో వయస్సు 67 సంవత్సరాలు.

బెంగాల్‌లో తీవ్రవాదశక్తుల చర్యలు

లోకసభలో హోంమంత్రి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— తీవ్రవాద శక్తులు అరాజకాన్ని సృష్టించే అవకాశాలను గురించి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అప్రమత్తతతో వున్నదని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న లోకసభలో వెల్లడించారు.

ఈ సందర్భంలో కొందరిని ప్రభుత్వం ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం కింద నిర్బంధంలో వుంచినట్లు ఆయన తెలిపారు.

శ్రీ కె. ఎల్. గుప్త అడిగిన ప్రశ్నకు శ్రీ చవాన్ జవాబుచెబుతూ కడచిన నెల 20 వ తేదీన అరెస్టుకాబడిన అతివాద కమ్యూనిస్టు పార్టీ పూర్వ భూతిపరులు వద్ద కొన్ని పత్రాలు దొరికినవని అన్నారు.

ఈ పత్రాలలో గెరిల్లాతర్యాలను గురించి నిర్దిష్టమైన సమాచారం లేదని శ్రీ చవాన్ తెలిపారు. అయితే ఆ పత్రాలలో నాడూమి ఉత్తర బెంగాల్‌కు సంబంధించిన కొన్ని ప్రాంతాలకు సంబంధించిన మ్యాపులు, దాబులు తయారీపై కొంత సమాచారం వున్నదని అన్నారు.

ఒరిస్సాలోని పంబల్పూర్, బరంపురం యూనివర్శిటీలకు గుర్తింపును మంజూరు చేసేముందు వాటి పరిస్థితులను పరిశీలించడానికి కమిటీని ఏర్పాటు చేయాలన్న సూచనను యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ అంగీకరించినట్లు భువనేశ్వర్ వార్త.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరవుభత్యం సమస్య

కేంద్రం స్థాయిలో చెలిస్తే కాగల ఖర్చు వివరాల సేకరణకు ఉపసంఘం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 14—

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కేంద్ర ఉద్యోగుల కిస్తున్న కరవుభత్యం స్కేల్స్‌ను అమలుజరిపే పక్షంలో, అందు అయ్యే ఖర్చు వివరాలను రూపొందించడానికి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్, నలుగురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఉద్యోగులలో ప్రతి తరగతికి వేరువేరుగా ఈ సంఘం వివరాలు రూపొందిస్తుంది.

పే కమిషన్ సిఫారసులను పరిశీలించి తన అభిప్రాయాన్ని వెల్లడించడానికి ఒక అధికారుల సంఘాన్నికూడా ఏర్పాటు చేస్తున్నారు.

ఈ సంఘం జనవరిలో సమావేశమై తర్వాత ఒకనెల రోజులలో తన నివేదికను అందజేస్తుంది.

జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ వేరు ఇక్కడ సమావేశమై ఈ విధాన్నినియమించింది.

జాయింట్ స్టాఫ్‌కౌన్సిల్ అధికార్యక్షులే నివేదికను పరిశీలించడానికి తిరిగి తర్వాత సమావేశమవుతుంది.

మూత్ర పిండాల మార్పిడి

సిద్ధి ఆసుపత్రిలో జరిగిన కృషి సాగింది

సిద్ధి, డిసెంబర్ 14— ప్రభుత్వంలో మరణించిన యువకుడి మూత్ర పిండాలను ఇద్దరు వ్యక్తులకు అమర్చి ఇక్కడ ప్రైవేటు ఆసుపత్రిలో డాక్టర్లు అమర్చారు.

12 మంది డాక్టర్ బృందం ఒకేసారి వేరువేరు వార్డులలో ఇద్దరు వ్యక్తులకు గంటలపేపు ఎట్టి శస్త్రచికిత్సలో మూత్ర పిండాలను అమర్చారు.

ఒక వ్యక్తి వయస్సు 43 సంవత్సరాలు, మరొక వ్యక్తి వయస్సు 38 సంవత్సరాలు. శస్త్ర చికిత్స అనంతరం ఇద్దరిలోనికి మూత్ర పిండాలు సరిగా పనిచేస్తున్నవని డాక్టర్లు ప్రకటించారు.

సిద్ధి ఆసుపత్రులోని డాక్టర్లు మొత్తం 28 మూత్రపిండాలు మార్పిడి చేసి అయిదవదిగా ఇవి పేర్కొన్నారు.

కాంగ్రెసు మహాసభ వాయిదా

వర్కింగ్ కమిటీ వచ్చేవారంలో సమావేశమై తేదీని నిర్ణయించగలదని కామరాజ్ ప్రకటన

మద్రాసు, డిసెంబర్ 14— జనవరి అయిదవ తేదీన సాంగ్లీలో జరగవలసిన కాంగ్రెసు మహాసభ వాయిదా పడినట్టు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు ప్రకటించారు.

మహాసభ జరిగే తేదీని మాట్లాడిన తర్వాత మహాసభను వాయిదా వేసినట్టు ఆయన ప్రకటించారు.

కొయినా, మహారాష్ట్రంలోని తదితర ప్రాంతాలలో ధూళంపట్ దృష్ట్యా ఈ మహాసభను వాయిదా వేశారు.

లావోస్ రాజు పదవీ విరమణ 14వ తేదీ ఉదయం మధురై నుంచి ప్రత్యేక విమానంలో మద్రాసు వచ్చారు.

'నాటో' కూటానికి శాశ్వత నౌకాదళం

మాస్కో, డిసెంబర్ 14— నాటో రాష్ట్రాలకు శాశ్వతంగా నౌకా దళాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ప్రమాదకరమైనదని ఇది సమీప అణ్వస్త్ర దళాల ప్రతిపాదనను పునరుద్ధరించడమేనని సోవియట్ వార్తా సంస్థ టాస్ విమర్శించింది.

నౌకాదళం ఏర్పాటునను ఇవ్వాలని నాటో రక్షణ మంత్రులు ఆమోదించడంపై వ్యాఖ్యానిస్తూ ఇది అంతర్జాతీయ ఉద్రిక్తతను పెంచడానికి ఉద్దేశించినట్టిదని ఆ వార్తా సంస్థ వ్యాఖ్యానించింది.

వియత్నాంలో అమెరికా జోక్యం

ఆర్థిక వ్యవస్థకు ప్రమాదకారి అని ఫుల్‌బ్రైట్ నిశితవిమర్శ

వాషింగ్టన్, డిసెంబర్ 14— వియత్నాంలో అమెరికా జోక్యం పరిణామంగా అమెరికా ఆర్థిక వ్యవస్థకు ప్రమాదకారిగా పరిణమించినదని డెమొక్రాట్ సెనెటర్ విలియమ్ ఫుల్‌బ్రైట్ వ్యాఖ్యానించారు.

వియత్నాం యుద్ధంవల్ల అమెరికాలో దారిద్ర్యం పెరుగుతున్నదని ఆయన అన్నారు.

సంప్రదాయక నిష్పక్షమైన విధానాలను పునరుద్ధరించకపోయిన పక్షంలో అమెరికా కూడా పతనమైన సామ్రాజ్యాలవలె పతనం కాగలదని ఆయన అన్నారు.

దారిద్ర్య సమస్యలను కార్యక్రమాలకు అవసరమైన కమ్యూనిస్టుల యుద్ధంకోసం ఆర్థిక త్యాగం చేయవలసి అయిన విమర్శించారు.

దారిద్ర్య సమస్యలకు పరిష్కారం కొరత ఏర్పడినదని ఆయన అన్నారు.

మద్రాసు అసెంబ్లీ మాజీ సభ్యుడు శ్రీ తిరుపతిరాజన్ డిసెంబర్ 11వ తేదీ మాట్లాడుతూ, విరుద్ధోగులైన జనశక్తి కార్మికులకు తిరిగి పనిప్రసాదించవలసి వచ్చి, మరొక కేంద్రంలో గాంధీజీ తన పనిపాట్లు నిర్వహించగలమని హామీపడ్డట్టు కొయంబత్తూరు వార్త.

పెత్తందారు

"స్వానుభవంతో వ్రాస్తే..."



ఇందిరా గాంధితో మారిషస్ ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— ఇండియాలో మారం రోజుల పాటు పర్యటించడానికి ఇక్కడికి వచ్చిన మారిషస్ ప్రధాని డాక్టర్ ఎస్. రామగులామ్ నిన్న సాయంత్రం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో చర్చలు జరిపారు.

ఈ చర్చలు దాదాపు 70 నిమిషాలు జరిగినవి. గత రెండున్నర సంవత్సరాలుగా మారిషస్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి శ్రీమతి గాంధికి డాక్టర్ రామగులాం వివరించారు.

మారిషస్ వచ్చే మార్చి 12 వ తేదీన స్వతంత్ర దేశంగా అవతరిస్తుంది.

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— హిందీ అమలుకు ఆందోళన ప్రారంభం కావడంతో ఢిల్లీలో పైలట్లకు గిరాకీ హెచ్చింది.

తమ కార్లకు నిప్పంటించి గగ్గలదనే అనేకమంది ఇంగ్లీషులోవున్న నెంబరు ప్లేట్లను తొలగించి హిందీ ప్లేటును వేయించారు.

కాంటన్‌లో రెడ్ గార్డుల మధ్య తీవ్ర సంఘర్షణలు

దాదాపు వంద మంది మృతి

హాంకాంగ్, డిసెంబర్ 14— కాంటన్ వాణిజ్య ప్రదర్శన సమీపంలో రెడ్ గార్డుల లోని ప్రత్యర్థి వర్గాలమధ్య జరిగిన సంఘర్షణలో దాదాపు నూరు మంది మరణించినట్టు మితవాది సమితి "ఎక్స్‌ప్రెస్" మీన్న వెల్లడించింది.

బాల్ పోస్టర్లపై ఈ తగాదా ఏర్పడినట్టు ఆ పత్రికా తెలియజేసింది.

ఈ పోరాటంలో పాల్గొన్న దాదాపు వెయ్యిమంది సైకిల్ గొడుగులను, బాణాలను ఉపయోగించారు.

చైనా వేసటు ఆ ప్రాంతానికి రావడంతో పోరాటం నిలిచిపోయినట్టు కాంటన్ నుంచి వచ్చిన యాత్రికులు తెలియచేశారు.

బెంగుళూరు, డిసెంబర్ 14 — నిన్న పట్టణ జరిపిన ప్రాంతంలోగల ఒక ప్యాకరీ వద్ద జరిగిన అల్లర్ల సందర్భంలో మైసూరు అసెంబ్లీ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎం. ఎస్. కృష్ణన్‌ను నిన్న ఉదయం పోలీసులు అరెస్టుచేశారు.

ప్రెసిడెంట్ టిటో ఆసియన్ దేశాల పర్యటన

బెల్‌గ్రేడ్, డిసెంబర్ 14— ఆవలరి మొదటివారంలో ప్రెసిడెంట్ టిటో ఇండియా, అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఇథియోపియా దేశాలు సందర్శించగలరని నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

ఆయా రాజ్యాధినేతలతో టిటో సంభాషణలను గురించి ఆ ప్రకటనలో ఏమీ చెప్పినప్పటికీ, వియత్నాం, పశ్చిమ ఆసియా సమస్యలను గురించి ఆయన చర్చలు జరపగలరని అనుకుంటున్నారు.

గత అక్టోబర్‌తో ముగిసిన నది మాసాలలో అస్సాంలోకి 1012 మంది పాకిస్థానీలు అక్రమంగా ప్రవేశించారు. వారందరినీ తిప్పివంపడం జరిగినదని హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. సి. శుక్లా ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

అస్సాంలో ఇప్పటికి 80 వేల మంది పాకిస్థానీలు కలరని ఆయన వివరించారు.

ఇండియాకు అమెరికా సహాయంలో కోత

అయితే, మన ముఖ్యావసరాలకు భంగంరాబోదని శ్రీ మురార్జీ ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—

ఇండియాకు అమెరికా చేస్తున్న సహాయంలో కోత జరగగలదని పత్రికలలో వస్తున్న వార్తలను పురస్కరించుకొని ఉప ప్రధాన మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడు లోకసభలో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ మన అత్యవసర అవసరాలకు అమెరికా సహాయంలో కోత వుండదనే ఆశాభావం వెలిబుచ్చారు.

అమెరికా సహాయంలో తలపెట్టబడిన కోత ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఉండబోదని ఆయన అన్నారు. ఇతర దేశాలవంటి అందే సహాయంలో పెరుగుదలకు ఎంతమాత్రం అవకాశం లేదని ఆయన అన్నారు. దాదాపు ఎక్కువ సహాయంకోసం తాము అర్థించలేదని ఆయన అన్నారు.

అమెరికా తన సహాయంపై కొన్ని షరతులను విధిస్తున్నదని ఒక ప్రతిపక్ష సభ్యుడు చేసిన ఆరోపణ "తప్పు" అని శ్రీ దేశాయ్ అభివర్ణించారు. ఇతర దేశాల ప్రయోజనాలను మేము రక్షించే విధంగా శ్రీ దేశాయ్ విరసించారు. అమెరికాకూడా కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని ఇతర దేశాలకు ఎంత సహాయం చేయాలో నిర్ణయించుకోవలసింది ఆ దేశమేనని శ్రీ దేశాయ్ అన్నారు.

దేశ ఆర్థికాభివృద్ధికి విదేశ సహాయం తీసుకోవలసిన అవసరం మంచి మనసు ఎప్పుడు కలుగుతుందో తాము చెప్పజాలనని ఉపప్రధాన మంత్రి అన్నారు. మొత్తం మీద వచ్చే దశాబ్దంలో దేశం స్వయం సమృద్ధిని సాధించ గలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

రూపాయి విలువను రెండవసారి తగ్గించాలని అమెరికా ఏమైనా వత్తిడి చేస్తున్నదా అని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా అటువంటిదేమీ లేదని శ్రీ దేశాయ్ సమాధానం చెప్పారు.

లోకసభలో శ్రీమతి లక్ష్మీ కాంతమ్మ హిందీ ప్రసంగం

ప్రతిపక్ష సభ్యుల హేళన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— ఆధికార భాషా సవరణ బిల్లుపై నిన్న తర్కవందనంలో ఆంధ్రకు చెందిన శ్రీమతి లక్ష్మీ కాంతమ్మ హిందీలో ప్రసంగించగా కొందరు ప్రతిపక్ష సభ్యులు అమెను పదే పదే హేళన చేశారు.

ఎవరు ప్రాణాలా ప్రసంగాన్ని? అని ఒక సభ్యుడు పేర్కొనగా ఆమె వివరణ తెలియజేస్తూ "ఈ ప్రసంగపాఠాన్ని నేనే స్వయంగా వ్రాశాను" అని అన్నారు.

ఆమె హిందీ ప్రసంగంలోని భాషా జ్ఞానాన్ని ఒక సభ్యుడు హేళనచేయగా, కొందరు సభ్యులు వినియోగించిన ఇంగ్లీషు కంటే నా హిందీ బాగానే వున్నదని అన్నారు.

పశ్చిమబెంగాల్‌లో కొత్తగా రెండు పార్టీలు

హుమయూన్ కబీర్, జహంగీర్ కబీర్‌ల నాయకత్వంతో ఏర్పాటు

కలకత్తా, డిసెంబర్ 14— పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా రెండు రాజకీయ పక్షాలను ఏర్పాటు చేయనున్నట్టు కబీర్ సోదరులు శ్రీ హుమయూన్ కబీర్, జహంగీర్ కబీర్ నిన్న ప్రకటించారు.

తమ తమ పార్టీలలో ప్రారంభంలో 20 మంది అసెంబ్లీ సభ్యులు చేరగలరని ఇరువురూ ప్రకటించారు. బంగ్లా కాంగ్రెసు, ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంటులకు చెందిన సభ్యులు, కొంతమంది ఇండిపెండెంట్స్ తమ పార్టీలలో చేర గలరని వారు చెబుతున్నారు.

శ్రీ హుమయూన్ కబీర్ ఇంకా తమపార్టీ పేరు ప్రకటించలేదుగాని జహంగీర్ కబీర్ మాత్రం తమ పార్టీ పేరు "నేషనలిస్టు పార్టీ ఆఫ్ బెంగాల్" అని తెలియజేశారు.

శ్రీ హుమయూన్ కబీర్ ఏర్పాటుచేయనున్నపార్టీతో తమకు ఎట్టి సంబంధాలు వుండబోవని జహంగీర్ కబీర్ యు. ఎన్. ఐ. విలేకరితో చెప్పారు.

ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంటుకు చెందిన శాసనసభ్యులు కనీసం ముగ్గురు ఒకటి, రెండు రోజులలో తమ పార్టీలో చేర గలరని శ్రీ జహంగీర్ కబీర్ తెలియజేశారు.

పి. డి. ఎఫ్. బలం పెరుగుదల

యునైటెడ్ ఫ్రంటుకు చెందిన ఇద్దరు శాసనసభ్యులు ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంటులో చేరినట్లు పశ్చిమబెంగాల్ వాణిజ్య మంత్రి శ్రీ హరేన్ముఖర్జీ తెలియచేశారు.

యునైటెడ్ ఫ్రంటుకు చెందిన మరి కొంతమంది సభ్యులు త్వరలోనే తమ పార్టీలో చేరగలరని కూడా ఆయన తెలియచేశారు.

బెంగాల్‌లో శాంతి భద్రతల పరిస్థితి

పరిశీలనకు ప్రతిపక్ష సభ్యుల బృందం పయనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— పశ్చిమ బెంగాల్‌లో శాంతి, భద్రతల పరిస్థితిని పరిశీలించడానికి పార్లమెంటులో ప్రతిపక్షసభ్యుల బృందం ఒకటి ఈ వారాంతంలో కలకత్తా పయనమౌతుంది.

అజయ్‌ముఖర్జీ మంత్రివర్గం ఇరవై అయిదవ్వటి నుంచి పోలీసుల దమనకాండ పెరిగినట్టు తమకు ఫిర్యాదులు వచ్చినదని ఆ బృందంలోని సభ్యుడు ఒకరు చెప్పారు.

ఈ ఫిర్యాదులకు సంబంధించిన ప్రతులను ప్రధానికి అందచేసినట్టు వారు చెప్పారు.

హైదరాబాద్‌లో అయిదుగురు మార్క్సిస్టులు అరెస్టు

సివిల్ సప్లైస్ ఆఫీసు ముందు పికెటింగ్ చేసినందుకు

హైదరాబాద్, డిసెంబర్ 14. నిన్న సాయంత్రం హైదరాబాద్‌లోని సివిల్‌సప్లైస్ కమిషనర్ ఆఫీసుముందు పికెటింగ్ చేస్తున్న అయిదుగురు మార్క్సిస్టులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు విద్యార్థులు కూడా ఉన్నారు.

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా అఖిల పక్ష కార్యాచరణ సమితి తలపెట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఈ పికెటింగ్ జరుపబడింది.

"ఒపెక్ నుంచి బ్రిటన్ వైదొలగాలి"

ఆఫ్రో-ఆసియన్ తీర్మానానికి జనరల్ అసెంబ్లీ ఆమోదం

న్యూయార్క్, డిసెంబరు 14— ఒపెక్ నుంచి బ్రిటను ఉపసంహరించుకోవాలని, ఆ ప్రాంతం ప్రజలపై అన్నిరకాల దమన నీతికి స్వస్తిచెప్పాలనిసమితి దర్శక త్రయత్న సంఘం రూపొందించిన తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ మొన్న ఆమోదించింది.

ఒపెక్‌లో బ్రిటను సేనల ఉనికి అరెబియన్ ప్రాంతం శాంతి, భద్రతలకు ప్రమాదకారిగా వున్నదని ఆఫ్రో-ఆసియన్ రాజ్యాలు తమ తీర్మానంలో పేర్కొన్నవి.

ఈ తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ 72-18 ఓట్ల లేదాతో ఆమోదించింది. 10 మంది ఓటింగ్‌లో పాల్గొనలేదు.

ఈ తీర్మానాన్ని తాము ఆమోదించలేమని ఆ పత్రం అనర్థాలతో కూడినదని, ఆకోవణలతోనిండివున్నదని దర్శక త్రయ సంఘంలో బ్రిటన్ పేర్కొన్నది.

భూకంపానికి తీవ్రంగా లోనైన ప్రాంతం

పతక్ తాలూకాలో 50 వేల మంది నిర్వాసితులు

కోయినానగర్, డిసెంబర్ 14— సతారా జిల్లాలోని పతన్ తాలూకాకు మొన్నటి భూకంపంవల్ల అత్యధికంగా నష్టం సంభవించినట్టు అధికార వర్గాలవారు తెలియచేశారు.

ఈ తాలూకాలోగల 191 గ్రామాలలో ఏదో విధమైన నష్టానికి గురికాని గ్రామం ఒక్కటి లేదు.

దాదాపు 50 వేలమందికి నివాసవాసం గాని, ఇతర సహాయంగాని అందజేయవలసి వున్నట్టు చెప్పబడుతోంది.

మృతులసంఖ్య 200కు మించే సూచన

పోమవారం భూకంపంలో మృతుల సంఖ్య 200కుకూడా హెచ్చుగా వుండే అవకాశమున్నట్టు వార్తలు వచ్చినప్పటికీ భూకంపానికి లోనైన 191 గ్రామాలలో ఇంకా 36 గ్రామాలకు చెందిన సమాచారం అందవలసివున్నది.

ఇప్పటికి తెలిసిన 170 మంది మృతులలో 158 కలాల విషయంలో శవ పంచనామీ ముగిసింది.

కోయినా ఆనకట్ట ఏ విధమైనదైన పగిలిపోవచ్చునని ప్రజలలో ఇంకా భీతి వ్యాపించివున్నట్టు నిన్న ఆ ప్రాంతంలో పర్యటించిన యు. ఎన్. ఐ. విలేకరి వ్రాస్తున్నాడు.

నిన్న కూడా ఈ ప్రాంతంలో భూకంపం నాలు సంభవించినవి స్వల్పమైనవే అయి నప్పటికీ, నిన్న రెండు ప్రకంపనాలను ప్రజలుకూడా గుర్తించగలిగారు.

పోమవారం నాటి దుర్ఘటన తర్వాత దాదాపు 100 వరకు స్వల్పమైన ప్రకంపనాలు సంభవించినట్టు వూనాలోని ఎపిసోడనా లయంలో రికార్డు అయింది.

విద్యుత్సరఫరా విషయమై త్రైపాక్షిక సమావేశం

బొంబాయి, డిసెంబర్ 14— అందుబాటులో వున్న విద్యుత్శక్తిని సరఫరా క్రమబద్ధం చేయడానికి, పూర్తిగా మానివేసేటట్టు పరిశ్రమలను నడపడానికి తగు పథకాలను తయారుచేయడానికి రాష్ట్రప్రభుత్వం, పారిశ్రామికవేత్తలు, కార్మికుల ప్రతినిధులు ఉన్నతస్థాయి త్రైపాక్షిక సమావేశం నిన్న జరిగింది.

మహారాష్ట్ర పరిశ్రమ, కార్మిక శాఖల మంత్రులు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

రోజు విడిచి రోజు పెక్సైర్ మిల్స్‌కు విద్యుత్శక్తి సరఫరాచేయాలని, అదేరోజున ఇతర పరిశ్రమలకు కూడా రోజువిడిచి రోజు రాత్రి సమయాలలో విద్యుత్సరఫరాచేయాలని ఈ సమావేశం నిర్ణయించింది.

కోయినా విద్యుత్ కేంద్రం పని ప్రారంభం

బొంబాయి, డిసెంబరు 14— కోయినా విద్యుత్ కేంద్రం మొదటి విభాగం విద్యుదుత్పత్తిని ప్రారంభించినట్లు మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రి గంగాధర్ తెలియజేశారు.

ప్రస్తుతం ఈ విభాగం 20 మెగావాట్స్ ఉత్పత్తి చేస్తున్నదట. "త్వరలో" 80 మెగావాట్స్ ఉత్పత్తి చేయగలదని ఆయన అన్నారు.

రెడ్‌క్రాస్ సంస్థ సహాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— భారత రెడ్‌క్రాస్ సంస్థ ఎర్రాస కొయ్యాలయంవారు భూకంప బాధితులకు 600 దుప్పట్లు, 20 వేల రూపాయల విలువగల ఆయిదువేల కిలోగ్రాముల పాలపొడి పంపారు.

భూకంపానికి గురికాని గృహ నిర్మాణం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— కోయినాలోని పదివేల మంది పౌరులకు భూకంపానికి లోనుకాకుండావుండే ఇండ్లను నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

కోయినాలో సెప్టెంబర్‌లో జరిగిన భూకంపంతర్వాతనే ఈ అభిప్రాయంవచ్చింది. అయితే సెప్టెంబర్, డిసెంబర్ 11 వ తేదీ భూకంపాల మధ్యగల సమయం వల్లనైనందున ఈ ప్రతిపాదన అమలుజరగలేదు.

ఉధాంట్ సంతాపం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— ఇండియా పశ్చిమ తీరంలో సంభవించిన భూకంపంలో పెద్దఎత్తున ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించడంవల్ల జాతీయాభివృద్ధి ప్రధాన కార్యదర్శి ఉంథాంట్ ప్రగాఢసంతాపం వ్యక్తం చేస్తూ మొన్న ఇండియా ప్రభుత్వానికి ఒక లేఖ పంపారు.

మాజీ సంస్థానాధీశుల దివాళాకోరు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— పశ్చిమ తీరంలో సంభవించిన భూకంపంలో నష్టపడినవారి సహాయార్థం రు. 25 వేలను మాజీ సంస్థానాధీశుల సంఘం ఉదారంగా ఇచ్చింది.

సైన్యంలో షార్ట్ సర్వీసు కమిషన్

కాశ్మీరిక కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతో కలుపుకొని మామూలు పౌరులకు, విద్యా సంస్థలలో యన్‌సిసి కమిషన్లుగల ఉపాధ్యాయవర్గ సభ్యులు, మామూలు మరియు ప్రాంతీయ సేనల (ప్రాంతీయ సేనలో ఆఫీసర్లతో సహా) పనిచేయు ఉద్యోగస్తులు మరియు నౌక మరియు వాయు సేనాదళంలో పనిచేయు ఉద్యోగస్తులకు 5 సంవత్సరాల కాలానికి 7వ షార్ట్ సర్వీస్ కమిషన్ కోర్సుద్వారా మామూలు సైన్యంలో షార్టు సర్వీస్ కమిషన్ యివ్వబడును.

అన్నిపదాల అర్హులని, తగినవారని భావించబడిన వారు వారి షార్టు సర్వీస్ కమిషన్ చివరి సంవత్సరంలో వర్మెనెంటు కమిషన్ ఇవ్వబడవచ్చు. అభ్యర్థులు వివాహితులు లేదా అవివాహితులు కావచ్చును. ప్రవేశంలో ఏ ప్రాంతంలోనైనా సేవచేయుటకు అభ్యర్థులు అన్నివిధాల శారీరకంగా తగినవారై యుండవలెను. ఈ క్రింది తరగతుల అభ్యర్థులు దరఖాస్తు చేయుటకు అర్హులు కారు. (ఎ) కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల / సెమీ గవర్నమెంటు అర్బనైజేషన్స్ / పబ్లిక్ సెక్టర్ అండర్‌టేకింగ్స్ కాంట్రాక్టుగలవి (బి) తొలగింపు పరీక్షలో పాస్ కమిషన్డ్ ర్యాంక్స్ అభ్యర్థులకు కనీస యిచ్చే ఏ ఆఫీసర్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూషన్ నుండైనా క్రమశిక్షణగా తీసివేయబడిన అభ్యర్థులు (సి) ఆఫీసరు, లక్షణాల లేనందువలన ఇండియన్ మిలిటరీ అకాడెమి, ఆఫీసర్స్ ట్రైనింగ్ స్కూలు, నావికా శిక్షణ గ్రాడ్యుయేట్ల కోర్సుల నుండి ఇంతకు పూర్వం తొలగింపబడిన అభ్యర్థులు.

వయోపరిమితులు : 1943, ఆగస్టు 2వ తేదీకి గాని మరియు 1949 ఆగస్టు 1వ తేదీ తరువాత అభ్యర్థులు జన్మించియుండరాదు.

విద్యార్హతలు : దరఖాస్తు దాఖలుచేయుటకు ముందుగా అభ్యర్థులు ఇంజనీరియింగ్ లేదా సమాన పరీక్షలో ప్యాసయియుండవలెను.

సాంకేతిక భారతదేశంలో నివసించు అర్హులైన వ్యక్తులు ప్రధానంగా ఢిల్లీ ఏరియా, ఢిల్లీ క్యాంటు / [illegible] బ్రిగేడ్ హెడ్‌క్వార్టర్సువద్ద [illegible] చేయబడును. విదేశాలలో నివసించు [illegible] పనిచేయు వారు సర్వీసెస్ సెలక్షన్ బోర్డు ఇంటర్వ్యూ చేయబడును. సర్వీసెస్ సెలక్షన్ బోర్డుకు సిఫారసు చేయబడి శారీరకంగా తగిన వారని నిర్ణయింపబడిన అభ్యర్థులు, భారీలన్నంతవరకు 1968 ఆగస్టులో ఆఫీసర్స్ ట్రైనింగ్ స్కూలు, మద్రాసులో ప్రారంభించే 7వ షార్టు సర్వీస్ కమిషన్ కోర్సు ప్రవేశమునకు యోగ్యత ప్రాతిపదికగా ఎన్నిక చేయబడుదురు. ప్రీ-కమిషన్ ట్రైనింగ్ కాలవ్యవధి దాదాపు 9 నెలలు. కనీస జీతంగా యివ్వబడుతుంది. వారి వైతనంలో అభ్యర్థులు ఎవరికివారే భరించుకొనవలెను. అభ్యర్థులు కలిదిండ్రులు అదాయం నెలకు రు 350/-లు మించకుండా వారికి ఆర్థిక సహాయం చేయబడుతుంది. కనీస అర్హతలు సంపాదన 2/యారీటి క్యాంటులో కమిషన్ యివ్వబడుతుంది మరియు సాధారణ రూల్సు క్రింద [illegible] అవుదిచేటి అలవెన్సు ఇవ్వబడుతుంది.

దరఖాస్తుచేయు విధము : మొదట అభ్యర్థులు ఏ జిల్లా పారములో దరఖాస్తు చేయుచున్నదీ తెలియజేయవలెను. అర్హులైన అభ్యర్థులు మామూలుకాగితముపై వ్రాసి పంపించి క్రింద సూచించిన వివరములు పూర్తి చేయవలెను.

1968 ఆగస్టులో ప్రారంభించే 7వ షార్ట్ సర్వీస్ కమిషన్ కోర్సు ప్రవేశమునకు అర్హతపు దరఖాస్తు:

(ఎ) పెద్ద అక్షరములలో పూర్తిపేరు (ఇంటిపేరు పూర్తిగా మదహరిస్తూ) (ఉద్యోగస్తులు వారి తక్కిత పేరును మరియు ర్యాంకు ఇవ్వవలెను)

(బి) తండ్రి పేరు

(సి) పూర్తి చిరునామా

(డి) జిల్లాకలెక్టరు జనన తేదీ (ఎడిట్టు చేయబడిన మెట్రిక్ లేదా సమానమయిన సర్టిఫికెట్టు ప్రతి తప్పనిసరిగా)

(ఇ) జాతీయత

దరఖాస్తుదారు భారత పౌరుడు లేదా పాకిస్థాన్, బర్మా, నేపాల్ అనినముల నున్నవారు లేదా భారతదేశమునకు చెంది పాకిస్థాన్ మరియు భారత దేశంలో స్థిరనివాసం ఏర్పరచుకొను ఉద్దేశ్యముతో వలస వచ్చినవారై యుండాలి.

(ఎఫ్) విద్యార్హత

(i) వ్యాసయిన పరీక్ష (సర్టిఫికెట్టు అటెస్టెడ్ కాపీ జతపర్చవలెను)

(ii) ప్రస్తుతము చదువుచున్నది (తగినదో)

(ప్రిలిమినరి ఇంటర్వ్యూకు పిలిచినచో అభ్యర్థులు వారితో అసలు వయస్సు మరియు విద్యా సర్టిఫికెట్లు తెచ్చుకొనవలయును).

పర్తిపై చేయవలసిన.

(ఎ) పైన యిచ్చిన వివరములు నిజమని

(బి) నేను ఈ కోర్సుకు ఒక దరఖాస్తు మాత్రమే దాఖలు చేసినాను

(సి) నేను ఉద్యోగములో లేను / కాంట్రాక్టిక ప్రతిపాదికపై ఉద్యోగములో నున్నాను కేంద్రప్రభుత్వము/ రాష్ట్ర ప్రభుత్వములు/ సెమి గవర్నమెంటు అర్బనైజేషన్స్ మరియు పబ్లిక్ సెక్టర్ అండర్ టేకింగ్స్‌లో కాంట్రాక్ట / క్రమమైన ప్రతిపాదికపై లేను). లో..... (వివరిత యజమాని సంతకముచేయుటకు ఆఫీసు స్టాంపు వేసిన ఒక నో అబ్జక్షన్ సర్టిఫికెట్టు జతపర్చబడినది)

(డి) నేను వయస్సు క్యాండిడేటును/కాదు (ఒక మంచి ఒక నో అబ్జక్షన్ సర్టిఫికెట్టు జతపర్చబడినది).

దరఖాస్తుదారు సంతకం

తేదీ.....

గమనిక : సైన్యంలో షార్టు సర్వీస్ కమిషనుకు దరఖాస్తులనే అందులైన అభ్యర్థులు ప్రిలిమినరి ఇంటర్వ్యూ తోడ్తుతే ఇంటర్వ్యూకు పిలవబడరు.

పై ఇచ్చిన వివరములు వయస్సు మరియు విద్యాసర్టిఫికెట్టులు అటెస్టు చేయబడినవాటితో జతపర్చి ఢిల్లీ ఏరియా/సబ్-ఏరియా/బ్రిగేడ్ హెడ్‌క్వార్టర్సుకు 1968 జనవరి 10వ తేదీలోగా దాఖలు చేయవలెను. ఏరియా/సబ్-ఏరియా హెడ్ క్వార్టర్సు లిస్టు తుదిభాగ యివ్వబడినది.

1. హెచ్‌క్యు ఢిల్లీ ఏరియా, ఢిల్లీ క్యాంటు; 2. హెడ్‌క్యు అంబాల సబ్-ఏరియా, అంబాల క్యాంటు. 3. హెచ్‌క్యు ఆంధ్ర (ఇండిపె) సబ్-ఏరియా, సికింద్రాబాద్; 4. హెచ్‌క్యు బీహార్ మరియు ఒరిస్సా (ఇండిపె) సబ్-ఏరియా, దినాపూర్ 5. హెచ్‌క్యు బొంబాయి సబ్-ఏరియా, బొంబాయి 6. హెచ్‌క్యు కలకత్తా సబ్-ఏరియా, కలకత్తా; 7. హెచ్‌క్యు డెహ్రాడూన్ సబ్-ఏరియా, డెహ్రాడూన్; 8. హెచ్‌క్యు జబల్‌పూర్ సబ్ ఏరియా, జబల్‌పూర్; 9. హెచ్‌క్యు జలంధర్ సబ్-ఏరియా, జలంధర్ క్యాంటు; 10. హెచ్‌క్యు లక్నో సబ్-ఏరియా, లక్నో; 11. హెచ్‌క్యు మద్రాసు మరియు శ్రీలంకసబ్-ఏరియా, మద్రాసు; 12. హెచ్‌క్యు మీరట్ సబ్-ఏరియా, మీరట్ క్యాంటు; 13. హెచ్‌క్యు మైసూర్ సబ్-ఏరియా, బెంగుళూరు; 14. హెచ్‌క్యు పూనా సబ్-ఏరియా, పూనా; 15. హెచ్‌క్యు 21, కమ్యూనికేషన్ జోన్ సబ్-ఏరియా, ఎలాహాబాద్.

ఇతర దేశాలలో నివసించు అభ్యర్థులు పై వివరములను విదేశాలలోనున్న ఇండియన్ మిషన్స్/పోస్టు 1968 జనవరి 10వ తేదీకి ఎడుటట్లుగా పంపించవలెను.

(ఎ) కనీసం రెండు సంవత్సరములు ఆఫీసరుగా ఎంబాడీడ్ సర్వీసును పెరిడొరియల్ ఆర్మీ ఆఫీసర్లు ప్రిలిమినరి ఇంటర్వ్యూ నుండి మినహాయింపబడుదురు. అలాంటివారి సమయంలో వారి కమాండింగు ఆఫీసర్లచే సిఫారసు చేయబడిన దరఖాస్తులు ఆర్మీ హెడ్ క్వార్టర్సు, ఆర్టిటి 6 (యుపిసి, (యు) కు పంపబడును.

గమనిక : పై (ఎ) మరియు (బి) లో సూచించబడిన టెరిటోరియల్ ఆర్మీ ఆఫీసర్లు హెడ్‌క్యు ఢిల్లీ ఏరియా/సబ్-ఏరియా/బ్రిగేడ్ హెడ్ క్వార్టర్సు నుండి నిర్దేశించిన దరఖాస్తు ఫారములను పొందవచ్చును.

(సి) పై (ఎ) మరియు (బి) లో సూచించబడినవారుగాక టిఎ ఆఫీసర్లు నాన్-సర్వీస్ క్యాండిడేట్లు ఈ ప్రకటనలో యిచ్చిన నమూనా ప్రకారం వారి పౌరాణిక దరఖాస్తులను దాఖలుచేయవలెను. ఏరియా/సబ్-ఏరియా/బ్రిగేడ్ హెడ్ క్వార్టర్సు వద్ద ప్రిలిమినరి ఇంటర్వ్యూలు ప్రమాణం. దినభత్యం లేదు. సైన్యంలో నున్నవారు డిసెంబరు డ్యూటీలో నున్నట్లు పరిగణించబడి ఇల్లే వారి ఊరుపై ప్రయాణము చేయుదురు. సర్వీసెస్ సెలక్షను బోర్డు ఇంటర్వ్యూకు ఏడుగురినవ్వుడు భారతదేశ ఎరిమికులకు లోబడి మామూలు బిందనల క్రింద అభ్యర్థులు ప్రయాణ భత్యమునకు అర్హులు.

గమనిక : సైన్యంలో షార్టు సర్వీస్ కమిషనుకు దరఖాస్తులనే అందులైన అభ్యర్థులు ప్రిలిమినరి ఇంటర్వ్యూ తోడ్తుతే ఇంటర్వ్యూకు పిలవబడరు.

పై ఇచ్చిన వివరములు వయస్సు మరియు విద్యాసర్టిఫికెట్టులు అటెస్టు చేయబడినవాటితో జతపర్చి ఢిల్లీ ఏరియా/సబ్-ఏరియా/బ్రిగేడ్ హెడ్ క్వార్టర్సుకు 1968 జనవరి 10వ తేదీలోగా దాఖలు చేయవలెను. ఏరియా/సబ్-ఏరియా హెడ్ క్వార్టర్సు లిస్టు తుదిభాగ యివ్వబడినది.

1. హెచ్‌క్యు ఢిల్లీ ఏరియా, ఢిల్లీ క్యాంటు; 2. హెడ్‌క్యు అంబాల సబ్-ఏరియా, అంబాల క్యాంటు. 3. హెచ్‌క్యు ఆంధ్ర (ఇండిపె) సబ్-ఏరియా, సికింద్రాబాద్; 4. హెచ్‌క్యు బీహార్ మరియు ఒరిస్సా (ఇండిపె) సబ్-ఏరియా, దినాపూర్ 5. హెచ్‌క్యు బొంబాయి సబ్-ఏరియా, బొంబాయి 6. హెచ్‌క్యు కలకత్తా సబ్-ఏరియా, కలకత్తా; 7. హెచ్‌క్యు డెహ్రాడూన్ సబ్-ఏరియా, డెహ్రాడూన్; 8. హెచ్‌క్యు జబల్‌పూర్ సబ్ ఏరియా, జబల్‌పూర్; 9. హెచ్‌క్యు జలంధర్ సబ్-ఏరియా, జలంధర్ క్యాంటు; 10. హెచ్‌క్యు లక్నో సబ్-ఏరియా, లక్నో; 11. హెచ్‌క్యు మద్రాసు మరియు శ్రీలంకసబ్-ఏరియా, మద్రాసు; 12. హెచ్‌క్యు మీరట్ సబ్-ఏరియా, మీరట్ క్యాంటు; 13. హెచ్‌క్యు మైసూర్ సబ్-ఏరియా, బెంగుళూరు; 14. హెచ్‌క్యు పూనా సబ్-ఏరియా, పూనా; 15. హెచ్‌క్యు 21, కమ్యూనికేషన్ జోన్ సబ్-ఏరియా, ఎలాహాబాద్.

ఇతర దేశాలలో నివసించు అభ్యర్థులు పై వివరములను విదేశాలలోనున్న ఇండియన్ మిషన్స్/పోస్టు 1968 జనవరి 10వ తేదీకి ఎడుటట్లుగా పంపించవలెను.

(ఎ) కనీసం రెండు సంవత్సరములు ఆఫీసరుగా ఎంబాడీడ్ సర్వీసును పెరిడొరియల్ ఆర్మీ ఆఫీసర్లు ప్రిలిమినరి ఇంటర్వ్యూ నుండి మినహాయింపబడుదురు. అలాంటివారి సమయంలో వారి కమాండింగు ఆఫీసర్లచే సిఫారసు చేయబడిన దరఖాస్తులు ఆర్మీ హెడ్ క్వార్టర్సు, ఆర్టిటి 6 (యుపిసి, (యు) కు పంపబడును.

గమనిక : పై (ఎ) మరియు (బి) లో సూచించబడిన టెరిటోరియల్ ఆర్మీ ఆఫీసర్లు హెడ్‌క్యు ఢిల్లీ ఏరియా/సబ్-ఏరియా/బ్రిగేడ్ హెడ్ క్వార్టర్సు నుండి నిర్దేశించిన దరఖాస్తు ఫారములను పొందవచ్చును.

(సి) పై (ఎ) మరియు (బి) లో సూచించబడినవారుగాక టిఎ ఆఫీసర్లు నాన్-సర్వీస్ క్యాండిడేట్లు ఈ ప్రకటనలో యిచ్చిన నమూనా ప్రకారం వారి పౌరాణిక దరఖాస్తులను దాఖలుచేయవలెను. ఏరియా/సబ్-ఏరియా/బ్రిగేడ్ హెడ్ క్వార్టర్సు వద్ద ప్రిలిమినరి ఇంటర్వ్యూలు ప్రమాణం. దినభత్యం లేదు. సైన్యంలో నున్నవారు డిసెంబరు డ్యూటీలో నున్నట్లు పరిగణించబడి ఇల్లే వారి ఊరుపై ప్రయాణము చేయుదురు. సర్వీసెస్ సెలక్షను బోర్డు ఇంటర్వ్యూకు ఏడుగురినవ్వుడు భారతదేశ ఎరిమికులకు లోబడి మామూలు బిందనల క్రింద అభ్యర్థులు ప్రయాణ భత్యమునకు అర్హులు.

భారతదేశ రక్షణలో సేవ చేయండి

davp 67/326

"ఇంగ్లీషు వ్యతిరేకాందోళన దేశ విచ్ఛిత్తికి దారితీస్తుంది"

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ హెచ్చరిక

పాట్నా, డిసెంబర్ 14—

ఉద్రేకపూరితమైన "అంగ్రేజీ హటావ్" (ఇంగ్లీషును తొలగించండి) ఉద్యమంలో పాల్గొని, రౌడీ చర్యలకు దిగవద్దని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న

సాంగ్లీ కాంగ్రెసు మహాసభలు వాయిదా

మరొకచోట రాష్ట్రంలో జరిగే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 13— మహారాష్ట్రలోని సాంగ్లీలో జనవరి ఆయిదవ తేదీ నుండి జరుగవలసిన కాంగ్రెస్ మహాసభలు మరొక తేదీకి వాయిదా వేయబడుతాయని కాంగ్రెసు మహాసభలు జరిగే స్థలం కూడా మార్చబడుతుందని తెలుస్తున్నది.

ప్రధాని ఈ విషయమై ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ హోం మంత్రి శ్రీ చవాన్‌లతో సంప్రతించారు. ఢిల్లీకి 15 తేదీ 16వ తేదీన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ వచ్చిన తర్వాత ఈ విషయమై తుది నిర్ణయం తీసుకోబడుతుంది. మహారాష్ట్రంలో కాంగ్రెస్ మహాసభలు జరుపబడుతుందా తర్వాతనని తెలుస్తున్నది.

ఇండియా, రష్యాల వాణిజ్య సహకారం

1968 ప్రణాళికపై ఢిల్లీలో చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13— వచ్చే ఏడాదికి వాణిజ్య ప్రణాళికను రూపొందించే నిమిత్తం ఇండియా, సోవియట్ యూనియన్‌ల మధ్య వే దీర్ఘకాల చర్చలు ప్రారంభమైంది.

సోవియట్ ప్రతినిధివర్గానికి వాణిజ్య శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. రామతంబీ స్వాగతం చెప్పారు. ఇండియా, సోవియట్ యూనియన్ మధ్య పారిశ్రామిక సహకారం అవకాశాల గురించి కొత్త అభిప్రాయాలను ఈ ఏడాది చర్చలు రూపొందించుకోవలసిన అవకాశాన్ని ఆయన వ్యక్తం చేశారు.

1967 సంవత్సర కాలంలో ఇండియా, రష్యాల మధ్య వస్తువుల మార్పిడిలో రెండు కొత్త అంశాలను చేర్చడం జరిగింది.

సోవియట్ సహాయంతో ఇండియాలో వెల కొట్టబడిన బిలాయ్ ఉక్కు కర్మాగారం నుండి పెద్ద మొత్తంలో ఉక్కును సోవియట్ యూనియన్ 1967లో దిగుమతి చేసుకొన్నది. అంతేకాకుండా ఇండియానుండి విమానాలు తయారు చేయడానికి న్యాయ మంత్రిత్వ శాఖను ముఖ్యమైన వ్యక్తులు చేయగా, రాష్ట్రంలో వి 170 అక్షరాలకింద అసెంబ్లీని గవర్నర్ పరిశీలించారని, స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లను రాష్ట్ర కాంగ్రెసు పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థుల తిరస్కారాన్ని పరిశీలించవలసిందిగా అసెంబ్లీకి ఆదేశించాలని కోరుతూ అభిప్రాయపడుతున్నారు.

ఈ రెండు అంశాల గురించి న్యాయవేత్తలు తీవ్రంగా అలోచిస్తున్నారు. అందువల్ల అసెంబ్లీని సమావేశపరచడంలో తోడ్పడ వలసిందిగా ఎత్తిన బెంగాలీ నాయకులు కేంద్ర మంత్రివర్గం అభిప్రాయపడుతున్నట్టు తెలుస్తున్నది

ఈలోగా ఎత్తిన బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ ఎకాపేదంద్ర సుందర్, శ్రీ సిద్ధార్థ శంకర్ రే, శ్రీ అతుల్యఘోష్ ప్రభృతులు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి గౌరవనీయ తీర్మానాలకు సంబంధించి రాష్ట్రంలో సంబంధమైన చిక్కులను హోం మంత్రి న్యాయమంత్రి ఇంకా పరిశీలిస్తున్నట్టు వారు చెప్పారు.

న్యాయమంత్రి శ్రీ గోవిందమేనన్ ఇప్పటికే ఈ సమస్యపై అటార్నీ జనరల్‌తో రెండుసార్లు సమావేశాలు జరిపినట్టు జరిగింది.

ఎత్తిన బెంగాల్ గవర్నర్ విన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని గురించి చర్చించారు.

రాష్ట్రంలో అన్ని అధికారాలుగాని లేదా కొన్నిటిగాని రద్దుపరచి చివరకు ఈ విధంగా రాష్ట్రంలోని వి 356 వ అధికరణ అమలుచేయడానికి న్యాయ మంత్రిత్వ శాఖను ముఖ్యమైన వ్యక్తులు చేయగా, రాష్ట్రంలోని వి 170 అధికరణ కింద అసెంబ్లీని గవర్నర్ సమావేశపరచి, స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌లను రాష్ట్ర కాంగ్రెసు పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థుల తిరస్కారాన్ని పరిశీలించవలసిందిగా అసెంబ్లీని ఆదేశించాలని కోరుతున్నారని అభిప్రాయపడుతున్నారు.

బెంగాల్ అసెంబ్లీని తిరిగి సమావేశ పరచే సమస్య

ప్రధానితో పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ సుందర్, శ్రీ అతుల్య ఘోష్ ప్రభృతుల చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 13—

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీని తిరిగి సమావేశపరచే విషయమై ఉత్పన్నం కాగల రాజ్యాంగ సంబంధమైన సమస్యలను గురించి తమ మంత్రివర్గ సహచరులతో ఇంతవరకు చర్చించలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు నాయకులకు చెప్పినట్టు తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసుఅధ్యక్షుడు డాక్టర్ ఎకాపేదంద్ర సుందర్, శ్రీ సిద్ధార్థ శంకర్ రే, శ్రీ అతుల్యఘోష్ ప్రభృతులు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి గౌరవనీయ తీర్మానాలకు సంబంధించి రాష్ట్రంలో సంబంధమైన చిక్కులను హోం మంత్రి న్యాయమంత్రి ఇంకా పరిశీలిస్తున్నట్టు వారు చెప్పారు.

అగ్రరాజ్యాల మధ్య అణ్వస్త్రాల పోటీ

ప్రమాదకారిగా వున్నదని స్వీడన్ ప్రతినిధి సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 13— ప్రపంచంలో అణ్వస్త్రాల పోటీ నానాటికి పెరుగుతున్నదని స్వీడన్ ముప్పు హెచ్చరించింది.

జనరల్ అసెంబ్లీ సమావేశంలో స్వీడన్ ప్రతినిధి మాట్లాడుతూ అగ్రరాజ్యాలు, రష్యా అమెరికాలు తమ అణ్వస్త్రాల పెంపు కార్యక్రమాలను తీవ్రంగా ఉధృతపరుస్తున్నవని ఎత్తిచూపి విరాళాలనుకరంగా వున్నదని హెచ్చరించారు.

వికేంద్రీకరణ సంప్రదాయంలో ఒక భాగమైన ఎలక్ట్రానిక్ పద్ధతి అణ్వస్త్రాల పోటీ నానాటికి పెరుగుతున్నదని శ్రీమతి అలా మిర్డాల్ తెలియజేశారు.

వికేంద్రీకరణ చర్చలకు ప్రధానమైన అవరోధం కొన్నిదేశాల విదేశాంగ దళాలే అని పాకిస్థాన్ ప్రతినిధి జీహాబుద్దీన్ మోహమ్మద్ ఎత్తిచూపారు.

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం

పి. సి. సి. డెలిగేట్లుగా ఏకగ్రీవంగా 15 మంది ఎన్నిక

అధికారవరానికి పది స్థానాలు కాగా సయోధ్యవర్గానికి అయిదు కేటాయింపు

(ఆంధ్రజ్యోతి విలేకరి) హైదరాబాద్ డిసెంబర్ 14—

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ వేటికుదయం ఇక్కడ సమావేశమై ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి 15 మంది డెలిగేట్లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది.

ఈ పదిహేను మందిలో పదిమంది అధికార పక్షంవారు కాగా మిగిలిన అయిదుగురు సయోధ్య వర్గానికి చెందినవారు.

ఎన్నికైన సభ్యుల పేర్లు: శ్రీయుతులు మాడభూషి వెంకటనారాయణ, మరుపట్ల విట్టల్ రావు, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, కమలాదేవి, అహమ్మద్, సి.హెచ్. మల్లికార్జునుడు, శ్రీమతి రామకుమారి దేవి, శ్రీమతి సుమిత్రాదేవి (అధికార పక్షం). శ్రీయుతులు ప్రగడ కోటయ్య, ఎం.సి. కేశవరెడ్డి, కె.ఎన్. నారాయణ, కె.ఇ. మాదన్న, వి.పి. కేశవరావు (సయోధ్య).

ముఖ్యమంత్రిని కాబోతా సరూపొందింపతలపెంచిగా అధికారి లేదనీ పార్టీ ఎక్కువ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని శ్రీ చొక్కారావు ప్రతిపాదించగా శ్రీ మాడల రామకృష్ణారెడ్డి బలపరిచారు

సయోధ్యవర్గం వారు తమ అయిదు పేర్లు ఇవ్వగా, ముఖ్యమంత్రి తమ వర్గానికి చెందిన పేర్లను ఇచ్చారు.

దుర్భిక్ష పరిస్థితి

రాష్ట్రంలో ఎలకోటవుతున్న దుర్భిక్ష పరిస్థితిని గురించి కూడా లెజిస్లేచర్ పార్టీ నేడు చర్చించింది.

రాష్ట్రంలో పరిస్థితిని గురించి యువులు ఎం. ఆర్. అప్పారావు, ప్రగడ కోటయ్య అప్పిరెడ్డి తోసహ ఎం. తంగ్రశేఖర్ రెడ్డి ప్రసంగించినట్టు తెలుస్తున్నది.

శ్రీ అప్పారావు ప్రసంగిస్తూ దుర్భిక్ష పరిస్థితులు ఒక్క మాదిరి కాలాలకాలు మాత్రమేకాక కృష్ణా జిల్లాలోని పెద్ద కాలువలన్నింటిలో కలదని అన్నారు.

దుర్భికంవల్ల జిల్లాలో 34 లక్షల ఎకరాలు దెబ్బతిన్నట్టు ఆయన చెప్పారు

వాగ్దానమనాగర ఏటిని నెల్లూరు, గుంటూరు జిల్లాలలో మరుదినిటిగా ఉపయోగించడానికి ముఖ్యమంత్రి అంగీకరించినట్టు తెలుస్తున్నది.

అధికార భాషల సంరక్షణ బిల్లు

ప్రథమ పరిశీలన పూర్తి

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 14—(లోకసభలో అధికారభాషల సవరణ బిల్లుపై జరిగిన చర్చకు సంబంధించిన మరికొన్ని సవరణలు నేడు ఇస్తున్నాము — ఎడిటర్)

దేశంలోగల వస్తుత క్లిష్ట పరిస్థితులలో అధికార భాషా సమస్యకు ఈ బిల్లు రాజీ పరిష్కారం వంటిదని హోం మంత్రి శ్రీ చవాన్ దీనిపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ వర్ణించారు.

బిల్లు ఉద్దేశాన్ని మరింతగా స్పష్టం చేయడానికి ఎదిత్వం కొన్ని సవరణలను ఆమోదించబడుతున్నదని హోం మంత్రి శ్రీ చవాన్ వివరించారు.

బిల్లును జాయింట్ పెర్లెక్టు కమిటీకి నివేదించాలని శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి చేసిన ప్రతిపాదనపై శ్రీ ఎ.బి. వాజ్‌పేయి (జన సంఘం), శ్రీ ఎస్. కృష్ణమూర్తి (డి.ఎం.కె.) తమ పేర్లు చర్చించుటకు అభ్యర్థన రాసి తెలుపగా స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి ఆ ప్రతిపాదనను త్రోసిపుచ్చారు.

తర్వాత పాల్గొనడానికి మరికొందరు సభ్యులకు అవకాశం ఇవ్వడానికి సాయంత్రం సమావేశాన్ని మరొక 40 నిమిషాలు పొడిగించారు. బిల్లుపై జరిగిన సాధారణ చర్చకు సమాధానమిస్తూ హోం మంత్రి శ్రీ చవాన్ అధికార భాషల సవరణ బిల్లు ఉద్దేశం చాలా పరిమితమైనదనీ, హిందీ దేశ అధికార భాష కావాలనే సమయంలో సందేహం లేదని అన్నారు.

ప్రస్తుతానికి అధికార భాషగా ఇంగ్లీషును కొనసాగించాలనే కొన్ని రాష్ట్రాలు కొంతమంది ప్రజలు ఉన్నారని, మిగతా వారు వారిని అర్థంచేసుకోవాలని, వారికి వివరించుకోవాలని, హిందీ దేశపు ఏకైక సంధాన భాష కావడం తప్పనిసరి అని ఆయన వివరించారు.

ఈ ఉద్దేశంతోనే పూర్వపు ఇద్దరు ప్రధానులు అధికార భాషగా హిందీ, హిందీయేతర ఎజిలు ఆమోదించడానికై వారు కొదవంతకాలం ఇంగ్లీషును కొనసాగించడానికి అంగీకరించారని శ్రీ చవాన్ తెలిపారు.

సంధాన భాషగా లేక అధికార భాషగా వారితీయ భాష ఉండాలనే విషయంలో వివాదం తలెత్తవచ్చు. ఈ విషయమై మనం సహేతుకంగా ఉండాలని ఆయన కోరారు. రాజ్యాంగ పరమైన హిందీ ఎక్షయమైతే, అది కేవలం వారితీయ భాష అని కాక, అధికార సంధాన ప్రజలు ఎగిరిపడ్డ భావగా నిర్ణయాన్ని చేసుకున్నదని, తాము హిందీ మాతృ రాష్ట్రాలకు చెందిన వారైనా హేతువాద దృష్టితో హిందీని అంగీకరించామని ఆయన వివరించారు. హిందీ అభివృద్ధి సంతృప్తికరంగా లేదని, దాని వ్యాప్తి తగినంత శ్రద్ధ తీసుకోవలేదన్న విమర్శలను ప్రస్తావిస్తూ, హిందీ వ్యాపించేయడానికి తీవ్రంగా కృషి చేయాలని, హిందీని నేర్చుకుని హిందీయేతరులకు నేర్పవలసిందని హోంమంత్రి సూచించారు

గత ఐదువందల సంవత్సరాలలో ఏ భారతీయ భాష అధికార భాష కాలేదని గమనించాలని, హిందీ సామ్రాజ్యతత్వం ఎమీ లేదని, సామ్రాజ్యతత్వం మన దేశంలోని అన్ని రంగాలనుంచి నిర్మూలించినామని శ్రీ చవాన్ స్పష్టంచేశారు.

తమ సహచరులు హిందీపట్ల ఎందుకు అయిష్టత కలిగిఉన్నారో హిందీవాదులు అవగాహన చేసుకోవాలనీ ఆయన అన్నారు

డి.ఎం.కె. హిందీని ఎందుకు వ్యతిరేకిస్తున్నదో శ్రీ చవాన్ ప్రస్తావించారు. డి.ఎం.కె. సభ్యులు కూడా పరాస్వామ్యవాదులని, ప్రజాస్వామ్యమంటే పంచ్రతినిధుల ద్వారానే యే వ్యవహారాన్నయినా శాసించుకొనడమని చవాన్ వర్ణించారు.

కోయంబత్తూర్‌కు లావోస్ రాజు ఆగమనం

మద్రాసు ఆహారమంత్రి ప్రభృతుల ఘనస్వాగతం

కోయంబత్తూరు, డిసెంబర్ 13— లావోస్ రాజు సవంగ్‌విలైన ఆయన బృందం విన్న ఉదయం బంగాళూరునుంచి ఇక్కడికి పి.పి.సి.కు విమానంలో ఆయన దేంచినప్పుడు ప్రత్యేకమైన స్వాగతం ఇవ్వబడింది.

రాజు వెంట, రాజకుమారి మహాయాంగ సవంగ్ తదితర బృంద సభ్యులు ఉన్నారు. ఇండియా పైమనకి దిగాడికి వెంచిన ప్రత్యేక విమానంలో ఆయన ఇక్కడికి వచ్చారు. మద్రాసు ఎక్షిక్యూటివ్ రాష్ట్ర ఆహార మంత్రి ఎస్ ఎ ఎండ్ అళగిరిసామి కోయంబత్తూర్ చేరిన వీర్ కొకదానికి ఆహ్వానించారు ఆమెమద్రాసు నగరం ఎత్తేసారువుడు ఆ వీరిను ధరించవలసిందిగా ఆయన జనుమారిని అభ్యర్థించారు.

రాజుకు ఆయన రెండు దోవతులను, లేనుక తయారుచేయబడిన ఉత్తరీయాలను బహూకరించారు

ఎత్తిన రైల్వేలో కోయంబత్తూరు, న్యూఢిల్లీల మధ్య డిసెంబర్ 12 న తేదీన ప్రయోగాత్మంగా కంటైనరు ప్రయోగ సర్వీసును ప్రారంభించారు.

రాష్ట్ర నాయకులలో బుద్ధికరవు

(ఆంధ్రజ్యోతి విలేకరి) హైదరాబాద్, డిసెంబర్ 14—

రాష్ట్రంలో వున్న కరవుకు, రాష్ట్ర కాంగ్రెసు నాయకులలో వున్న "బుద్ధి కరవు"కు ఎటువంటి సంబంధం లేదని శ్రీ చింతలపాటి వీరభద్రమూర్తిరాజు ఎద్దేవా చేసారు.

నేడు ప్రకాశం హాలులో జరిగిన పి.సి.సి. సమావేశంలో కరవును గురించి మాట్లాడుతూ ఆంధ్ర ప్రజలకు ముఖ్యంగా నేటి కాంగ్రెసు పెద్దలకున్న విచిత్ర మనస్తత్వాలను వివరిస్తూ, "ప్రతి ముఖ్యమంత్రిని ప్రియతమ నాయకుడుగా పర్యవసిస్తారు. ఎదురు దగిన వెంటనే ఆ ప్రియతమ నాయకుడిని ఒక్కమాటుగా మరచి పోతారు. తదుపరి కొత్తవాడినెంట పడతారు" అని శ్రీ మూర్తిరాజు అన్నారు.

"మంచి కష్టకాలంలోనప్పుడే కలుసుకొంటామని అనుకొంటాను. కరవు వచ్చింది కాబట్టి విపత్కాలమ్మింటిని మరిదాము. ఇకముఖ్యమైన గురించి ఆలోచిస్తున్నాము. దాగుంది కానీయండి మనలో మనం పొట్లాడుకొనడం మానేసి, కరవుతో పోరాడదాం" అని శ్రీ మూర్తిరాజు అన్నారు.

పి. సి. సి. అధ్యక్షుడికి తక్కువ కాకుండా అని పేర్కొని, ప్రతి విషయానికి ముఖ్యమంత్రి ఏమంటారోనని ఎదురు చూడకుండా తమ "బుద్ధి" దానాన్ని వినియోగించుకొనడం అయన విధి అని మూర్తిరాజు అన్నారు.

గ్రీస్‌లో సైనిక విప్లవం

ఏథెన్స్‌లోని కీలక ప్రాంతాలలో సాయుధ దళాల మోహరింపు

ఏథెన్సు, డిసెంబర్ 13—

ఏథెన్స్‌లోని పార్లమెంటు భవనాన్ని ఆకస్మాత్తుగా సైనిక దళాలు చుట్టు ముట్టడంతో గ్రీస్‌లో పూర్వం జరిగిన తిరుగుబాటుకు ప్రతిగా మరొక తిరుగుబాటు ప్రారంభమైనట్టు విశ్వసిస్తున్నారు

సాలోనికాలోని సైనిక దళాలు ప్రస్తుత ప్రభుత్వంపై తిరుగుబాటును ప్రారంభించాయి.

సైనికులు, సాయుధ శకటాలు గ్రీస్ రాజ ప్రాసాదం, నేవీకి చెందిన కమ్యూనికేషన్స్ సెంటర్‌లను కేంద్రీకరించబడుతున్నాయి

ఉత్తర భాగంలోగల గ్రీస్‌లోని రెండవ పెద్దనగరం సాలోనికాతో ఎథెన్స్‌కు కలిగి కమ్యూనికేషన్ సంబంధాలు ఎర్పిన్నట్టు తెలియబడినాయి.

గత ఎప్రిల్ 21 న సైనిక విప్లవం జరిగిన తర్వాత వార్తలమీద భవనం చుట్టు సైనిక దళాల నమ్మకత్వం అవసరం ఇదే ప్రథమం. సైనికులకు మద్దతుగా టాంకులు కూడా ఉంచబడినాయి.

పార్లమెంటుకు ఎదురుగా కల విదేశాంగ కార్యాలయ భవనం చుట్టూ సైనికులు ఉంచబడినారు. గ్రీస్ రాజప్రాసాదం ముందు ఒక టాంకు ఉంచబడింది.

గ్రీస్ రాజు కాన్‌స్టంటైన్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యాల పునరుద్ధరణకు తాను చేపట్టిన కృషిలో సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మధ్య గ్రీస్‌లోని ప్రధాన పౌరవరం లారిస్సా నుంచి గ్రీస్ రాజు చేసిన విజ్ఞప్తిని షార్ట్‌వేవ్ పై రేడియో ప్రసారం చేసింది.

సాలోనికాలోని మూడవ సాయుధ దళం ప్రస్తుత సైనిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసినట్టు తెలుస్తున్నది.

మిగతా దేశంతో ఏథెన్స్‌కుగల టెలికమ్యూనికేషన్ సంబంధాలు విచ్ఛిన్నం చేయబడినాయట.

కొత్త ప్రభుత్వం

ప్యారిస్, డిసెంబర్ 13— గ్రీస్ రాజు కాన్‌స్టంటైన్ నేడు అధికారంలో ఉన్న సైనికప్రభుత్వానికిపోటీగా లారిసాలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పరచారని అనధికార వార్తలు తెలుపుతున్నాయి.

లారిసా మధ్య గ్రీస్‌లో ఉన్నది.

అరెస్టయిన యు. పి. మంత్రుల ప్రవర్తన

మెజిస్ట్రేట్లు కాంగ్రెస్ బానిసలని, పోలీస్ మనుష్యులని కోర్టులో నినాదాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14—

నిన్న సాయంత్రం ఐదు గంటలు కాగానే, విచారణకు తీసుకొని వచ్చిన ఇద్దరు యు. పి. మంత్రులు, మిగతా నిర్బంధితులు సమయం అయిపోయిందని తాము వుండమని కోరు గదినుంచి బయటకు వెళ్ళిపోయారు. బయటచేరి అధి రభాషల బిల్లుకు వ్యతిరేకంగా వారు నినాదాలు చేయ ప్రారంభించారు.

వారిని లోనికి రమ్మని పోలీసులు కోరగా లోనికి రానందుకు మెజిస్ట్రేటు అవసరమైతే బలప్రయోగం జరిపి తీసుకొని రావలసిందిగా ఆదేశించారు. పోలీసులు వారిని లేవనెత్తి లోనికి తీసుకొనివెళ్ళారు. ఆ పర్యటనలో పోలీసు డిప్యూటి సూపరింటెండెంటు మెజిస్ట్రేటు గాయపరిచినారు. కోర్టు గదిలో కూడా వారు ఇంగ్లీషు వ్యతిరేక నినాదాలు చేయ ప్రారంభించారు. ఆ అరుపుల మధ్యలో నే మెజిస్ట్రేటు కోర్టు సమావేశం ముగిసే వరకు వారికి శిక్ష వేస్తూ తీర్పు చెప్పారు

మేజిస్ట్రేటు తీర్పు చెప్పుగానే ఎస్ ఎస్. పి. కార్యకర్తలు 'మేజిస్ట్రేటు కాంగ్రెసికి గులామ్ హై' మేజిస్ట్రేటు కాంగ్రెసి బానిసలు' అని బిగ్గరగా దూషణలాడారు. వారు 'మేజిస్ట్రేట్ పోలీస్‌కా అధ్మీహై' (మేజిస్ట్రేటు పోలీసు మనిషి) అని అన్నారు. కొంచెం గడ్డ వదలిపెట్ట శిక్షామన్నవి ఉల్లంఘించినా వినకుండుసలారిపిస్తల్ పోలీసులు ఎయిమ్ గంటిపేరాలు పంపిస్తే ఇంగ్లీషు వ్యతిరేకప్రదర్శనలు ఇంకా ఉధృతమైన రూపు బయటకు వస్తున్నాయి. ఈ లోగా యు. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ సహాయ్ యాదవ్ అభ్యర్థుడి ఎన్నికయినట్టు తెలిసింది.

తమ పిటిషన్లు పరిశీలించి మంత్రి ప్రకటించినట్టు నేటి సంచికలో ప్రచురించబడినట్టు కోర్టు ఆదేశాలు జరిపించాలని కోరారు. వారి పిటిషన్లు ఆమోదయోగ్యంగా లేకపోవడమే కారణంగా రద్దుచేయబడినట్టు ప్రకటించారు.

యు.పి. ముఖ్యమంత్రి తప్పుపట్టారు

లక్నో, డిసెంబర్ 13— యు. పి. ప్రభుత్వం, సంబంధిత ఉద్యోగులు ఆందోళనలు చేయడం వల్ల 13 మంది ఉపాధ్యాయులపై నిర్బంధ చర్యలు తీసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేడు రాష్ట్ర గవర్నర్ డాక్టర్ గోపాలరెడ్డితో ఢిల్లీ ఇద్దరు యు. పి. మంత్రుల అరెస్టుపై సంప్రతించారు ఈ వ్యవహారంలో తమ అభిప్రాయాన్ని గవర్నర్‌కి వివరించారు.

మంత్రులు 144 సెక్షన్‌ను ఉల్లంఘించి అరెస్టు కావడం రాజ్యాంగాన్ని రక్షించినట్టు కాదని రాష్ట్రన్యాయశాఖ అడ్వొకేట్ జనరల్ అభిప్రాయం మిచ్చారని తెలుస్తున్నది. శ్రీ చరణ్‌సింగ్ తన సహచరులు చర్యను సమర్థించారు.

బ్రహ్మపుత్ర లోయలో రిజర్వు భూముల ఆక్రమణ

విస్తృతంగా కమ్యూనిస్టుల ఉద్యమం

గౌహతి, డిసెంబర్ 13—

అస్సాంలోని బ్రహ్మపుత్ర లోయ ప్రాంతంలో ప్రభుత్వ రిజర్వు భూములు, తేయాకు తోటల రిజర్వు భూములను బలవంతంగా ఆక్రమించే ఉద్యమం తీవ్రమవుతున్నది.

మితవాది కమ్యూనిస్టుపార్టీ ఈ ఉద్యమాన్ని నిర్వహిస్తున్నది.

గత సంవత్సరం రిజర్వు భూముల ఆక్రమణ ఉద్యమం కొన్ని ప్రాంతాలలో మాత్రమే చేపట్టబడింది. ఇప్పుడు దాని పరిధిలోని గోయల్పారా జిల్లాసుంచి ఉత్తరంలోని లఖిమ్‌పూర్ జిల్లా వరకు వ్యాపింపచేస్తున్నారు. కొన్ని చోట్ల ఎకరాల వరకు భూములను ఆక్రమించారు

ఈ ఉద్యమం వల్ల క్రితం నెల నవంబరు, డిసెంబరు జిల్లాలలో 13 మంది ఉపాధ్యాయులపై నిర్బంధ చర్యలు జరిగినట్టు తెలియవచ్చింది.

భూకంపంలో మృతుల సంఖ్య 192 కు పెరుగుదల

కోయినా, డిసెంబర్ 14— కోయినా నగరంలోను, మహారాష్ట్రలోని ఇతర ప్రాంతాలలోను గత సోమవారం సంభవించిన భూకంపంలో అయిదువందల పాసినవారి సంఖ్య 192 కు పెరిగినట్టు ఇక్కడికు చేరిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

గాయపడినవారి సంఖ్య కూడా రెండు వేలుగా తేలింది.

కోయినానగరంలోను, సతారా జిల్లాలోని పాటన్ తాలూకా గ్రామాలలోను 173 మంది మరణించినట్టు కథనాలు వచ్చినట్టు, రత్నగిరి, సాంగ్లీ జిల్లాలలో 13 మంది మరణించినట్టు తెలియవచ్చింది.

టుటికొరిన్ రేవు

నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం యత్నిస్తుంది

న్యూఢిల్లీ, డిసెంబర్ 13— టుటికొరిన్ పోర్టు ప్రాజెక్టుకు రు. 24.40 కోట్ల వ్యయం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం తుది ఆమోదం లభించింది.

కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ పి. కె. ఆర్. ఎ. రావు నేడిక్కడ యిచ్చిన రాజ్యసభలో వెల్లడించారు

ఈ పథకంలో గత మార్చి 31వ తేదీ వరకు ప్రాజెక్టుకు అయిన వ్యయం రు. 3.46 కోట్లను కూడా చెల్లించడం జరిగింది.

ప్రధాని రాయబరేల్లి పర్యటన వాయిదా

యు.పి. ప్రభుత్వం సలహాపై

న్యూఢిల్లీ, డిసెంబర్ 14— యు. పి. గవర్నర్ ముఖ్యమంత్రి సలహాపై డిసెంబర్ 16 వ తేదీన రాయబరేల్లిని సందర్శించడాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వాయిదా వేసుకున్నారు

గవర్నర్ డాక్టర్ బి. గోపాలరెడ్డి, ముఖ్యమంత్రి చరణ్‌సింగ్ వేరు వేరుగా పంపిన సందేశాలతో ప్రధానితో మాట్లాడారు

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనట్టు ఉన్నదని వారు తెలిపారు తమ రాయబరేల్లి పర్యటన ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాని భారం కల్పించవలసిన ఈ ప్రయత్నాన్ని వాయిదా వేసుకున్నారు.

ఎర్రంపల్లి ఒంగోలు తాలూకాలో నిషేధాజ్ఞలు

ఒంగోలు, డిసెంబరు 14— అతివృష్టి వలన నాయుడుపాలెం వద్ద మూసీనది ఉప్పొంగి వచ్చి రాకపోకలకు అంతరాయం కల్పించి మొన్న ఎనుబులు. లారీలు, కాట్లు పూర్తిగా అగిపోయాయి. ఈ పర్యటం వలన తాలూకాలో వివిధ నిషేధాజ్ఞలు జారీచేయబడి తీసుకున్నట్టు తెలుస్తున్నది.

దుర్భిక్ష ప్రాంతాల సహాయానికి కృషి

ప్రభుత్వం తగు చర్యలు గైకొంటున్నట్టు రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్ డిసెంబర్ 14—

రాష్ట్రంలో దుర్భిక్ష ప్రాంతాల ప్రజల సహాయానికి రాష్ట్ర ప్రభుత్వం గైకొంటున్న వివిధ చర్యల గురించి రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు ప్రదేశ్ కాంగ్రెసు సమావేశంలో వివరించారు.

ఆహార ధాన్యాల సమకూర్పు తగినంతగా చేయడానికి తగు చర్యలు గైకొంటున్నట్టు కూడా ఆయన హామీ ఇచ్చారు

మెట్ట ప్రాంతాలు బాగా దెబ్బతిన్న జిల్లాలకు, అదే జిల్లాలలోని మిగిలిన ప్రాంతాలనుంచి ఆహార పదార్థాలను సమకూర్చి చేయవచ్చునన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

రాయలసీమకు ఇతర జిల్లాలనుంచి కూడా ఆహార పదార్థాలను సరఫరా చేయవలసిన అవసరమున్నదని శ్రీ వి. బి. రాజు వివరించారు.

విస్తృత సమావేశంలో దుర్భిక్ష ప్రాంతాల సహాయానికి రాష్ట్ర మంత్రివర్గం గైకొన్న నిర్ణయాలను శ్రీ రాజు వివరించారు.

కాల్వలు, చెరువులు మరమ్మతులకు వెంటనే చేపట్టడం అవసరమైనదని ఆయన వివరించారు

అనేక గ్రామాలలో త్రాగేనీటికి కూడా కరవు ఏర్పడినట్టు మంత్రి అంగీకరించారు ఆయా ప్రాంతాలకు నీటిని అందించేందుకు తగు చర్యలు గైకొనబడినవని, పశుగ్రాసానికి ఆ ప్రాంతాలలో కొరత వుండబోదని ఆయన చెప్పారు.

కొరత ప్రాంతాలకు పశుగ్రాసం రవాణాకు బార్జీలలో కొన్ని మినహాయింపులను ఇవ్వడానికి రైల్వే అధికారులు అంగీకరించారని, ఇందుకు అదనంగా అదనపులలో ఎక్కువలను సేకరించడానికి తగు కార్యాలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు.

శ్రీ వి. బి. రాజు పి. పి. సికి ఉపాధ్యక్షులు కూడా. దుర్భిక్షప్రాంతాల సహాయానికి పి. పి. సి. తన సహాయక చర్యలను స్వతంత్ర ప్రాతిపదికపై గైకొనాలని, ఇందు నిమిత్తం స్వతంత్రంగా ఒక యంత్రాంగాన్ని నెలకొల్పాలని శ్రీ రాజు సూచించారు. దుర్భిక్ష ప్రాంతాల సహాయానికి ప్రజల నుంచి పి. సి. సి. రాజాలు కూడా సేకరించాలని ఆయన సూచించారు.

జిలా స్థాయిలో సహాయక సంఘాలను కూడా ఏర్పరచాలని శ్రీ వి. బి. రాజు సూచించారు.

దుర్భిక్షానికి గురైన జిల్లాలకు చెందిన పక్షాలు, తమ తమ జిల్లాలలో దుర్భిక్ష పరిస్థితులను గురించి వివరించారు.

శ్రీకాకుళం జిలాలో సాగులకు అధిక భాగం చెరువులపై ఆధారపడి వున్నందున, ఈ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ పథకాలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని శ్రీకాకుళం జిల్లాకు చెందిన శ్రీయుతులు ఎం. తులసీదాసు, ఎల్. లక్ష్మణదాసు, టి.పాపారావు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం రూపొందించిన కార్యక్రమాలను వెంటనే చేపట్టాలని శ్రీ తులసీదాసు కోరారు అధికారులు కాంగ్రెసు కార్యకర్తలు అందరు కలసి పనిచేస్తే మాపు సాధ్యమవుతుందని ఆయన సెలవిచ్చారు.

జిల్లాలో పశుకాలంలో ఏ మంత్రి కూడా పర్యటించలేదని శ్రీ లక్ష్మణదాస్ పేర్కొన్నారు జిల్లాలో పర్యటించిన అధికారులు జిల్లాలో నిర్దిష్టమైన ఎటువంటి సలహాలను గురించి తిక్కువగా అడగ

ఎ ఎస్ సి కంట్రాక్టర్స్ రిజిస్ట్రేషన్

(బ్రిటిష్ గిరి మరియు గోల్కొండ వస్త్రగ డిఫెన్స్ సర్వీసులకు తాజా మాంసం, కోళ్ళు, తాజా చేపలు, తాజా కూరగాయలు, తాజా పండ్లు, తాజా బంగాళాదుంపలు, ఉల్లిపాయలు/ వెల్లుల్లి, ఎయిరేటెడ్ వాటర్ బిస్ (MM). తాజా గ్రుడ్లు. బ్రెడ్ బేక్, బార్కర్ కామన్, లైమ్‌జ్యూస్, కరైపుల్లలు మరియు అద్దెరవాణాలవంటి తాజా వస్తువులను సప్లయ్ చేయడానికి రిజిస్ట్రేషన్ చేసిన అప్రూవ్ అయిన ఎ ఎస్, సి కంట్రాక్టర్లకు. కంట్రాక్టు వ్యాపారంలో అనుభవం గలిగిన విశ్వసనీయమైన వ్యక్తులు / పరిచయాల నుంచి దరఖాస్తు ఫారాలు కోరబడుతున్నవి.

(ఎ) దరఖాస్తుదారుని పేరు మరియు పూర్తి చిరునామా (బి. రిజిస్ట్రేషన్ కోరదానికి అర్హతలు మరియు సైజులు (సి) గత అనుభవము (డి) ఇప్పటికే పనులు పరిచయము మరియు ఆదాయం పన్ను చెల్లిస్తున్నారు పై సమాచారాలను ఉదహరిస్తూ దరఖాస్తు ఫారాలను డిప్యూటీ రైల్వే రిక్రూటింగ్ ఆఫీసర్ అండ్ ట్రాన్స్‌పోర్టు, హెడ్ క్వార్టర్స్ ఆంధ్ర (ఇండియా) సబ్ ఏరియా పింగ్రాబాదు-10 కు అంతకుమునే పంపవలెను పిలువబడినప్పుడు దరఖాస్తుదారులు వారి సైనికుల ఎవెట్స్ మరియు గతంలో వారు అనుభవం పన్ను సర్టిఫికేట్ల వివరాలను దరఖాస్తుదారులు తీసుకొనివెళ్లగలరు వుండవలెను. సూచనలుగా కంట్రాక్టర్లు ఈ పద్ధతిలో ఈ విధంగా సప్లయ్ చేయవలసి వున్నది:

(ఎ) అర్హ పరిపత్రదారులకు వండ్లు తాజా కూరగాయలు, బంగాళాదుంపలు మరియు ఉల్లిపాయలు / వెల్లుల్లి మున్నగు వీటన్నీ అయినటువంటి అన్నీ.

బి. పరిపత్రదారులకు: సైజ (ఎ)లో ఉదహరించినవి కాక మిగిలిన అన్ని అర్టికల్స్

పేర్కొనబడిన ఇతర సమాచారములు కావలసిన పై అధికారి నుంచి పొందవచ్చును.

DAVP-683 /224 /67

ది సహాయక్ ఫైనాన్స్ & ఇన్వెస్టుమెంటు కార్పొరేషన్ లిమిటెడ్.

(1961లో భారతదేశంలో ఇన్‌కార్పొరేట్ చేయబడినది)

రిజిస్టర్డు ఆఫీసు: బోర్డు దాక్సు నెం: 13[2] అంధ్ర బ్యాంకు బిల్డింగు, సుల్తాన్ బజార్, హైదరాబాద్, (ఆం. ప్ర)

అసాధారణ సర్వసత్య సమావేశపు నోటీసు

ఈ క్రింది తీర్మానాన్ని పరిశీలించి క్షణమును ధ్రువీకరించవలెనని వారణంతోగాని, లేకుండాగాని సాధారణ తీర్మానంగా ప్రాయబడినది హైదరాబాదు. సుల్తాన్ బజార్, అంధ్ర బ్యాంకు బిల్డింగుపద్ద గల కంపెనీ రిజిస్టర్డు ఆఫీసువద్ద 1967 డిసెంబరు 10 వ తేదీ బుధవారం ఉ॥ 10.30 గంటలకు కంపెనీ సభ్యుల అసాధారణ సర్వసత్య సమావేశం జరుగుతుందని ఇందుమూలగా నోటీసు చేయబడినది.

(బోర్డు యొక్క ఉత్తర్వుతో)

కె. వేణుగోపాల్.

తేది 30.11.1967. కార్యదర్శి.

గమనిక: ఈ సమావేశమునకు హాజరయి ఓటు చేయగలిగిన ప్రతినిధులు సభ్యులు గా హాజరయి ఓటు చేయవచ్చు ప్రాక్సీలు నియమించుటకు అధికారము గల సభ్యుడు ప్రాక్సీ కంపెనీ సభ్యుడు కానవసరంలేదు

కంపెనీల చట్టం, 1956 యొక్క సెక్షన్ 173 క్రింద కావలసిన విధంగా సవరణ

డైరక్టర్ల బోర్డు 1967 నవంబరు 15వ తేదీ తీర్మానంలో శ్రీ ఎస్. రామాచారి కంపెనీ సెక్రటరీగ డైరక్టరు నియామకము పరిశీలించి చట్టం సెక్షను 302 క్రింద సవరణను 30 వ తేదీతో వాటాదారులకు నోటీసు ద్వారా తెలియజేసినటువంటి మరియు 1967 నవంబరు 15వ తేదీ జరిగిన డైరక్టర్ల బోర్డు సమావేశంలో మేనేజింగ్ డైరక్టరు శ్రీ ఎస్. రామాచారికి నిర్ణయించిన వారి వేతనమును ఆమోదించుచు తీర్మానించడమైనది.

(బోర్డు యొక్క ఉత్తర్వుతో)

కె. వేణుగోపాల్.

తేది 30.11.1967. కార్యదర్శి.

గమనిక: ఈ సమావేశమునకు హాజరయి ఓటు చేయగలిగిన ప్రతినిధులు సభ్యులు గా హాజరయి ఓటు చేయవచ్చు ప్రాక్సీలు నియమించుటకు అధికారము గల సభ్యుడు ప్రాక్సీ కంపెనీ సభ్యుడు కానవసరంలేదు

తుని, ప్రత్తిపాడు తాలూకాలకు సత్వర ప్రభుత్వ సహాయం

-మంత్రి తోట రామస్వామి హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) పెద్దాపురం, డిసెంబరు 14—

తూర్పు గోదావరి జిల్లా మెట్టప్రాంతాలు ముఖ్యంగా తుని, ప్రత్తిపాడు తాలూకాలు మూడు సంవత్సరాలుగా తీవ్ర జీవనానికి గురవుతున్న దృష్ట్యా, ప్రభుత్వం అక్కడి ప్రజలను తగిన విధంగా ఈ సంవత్సరం సత్వరమే ఆదుకొంటుందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి మొన్న హామీ ఇచ్చారు.

ఆయన అన్నవరం పంచాయతీ సమితి ప్రాంతంలోని దుర్విడి గ్రామంలో పర్యటిస్తూ, బెంచిపూలతో సభ కార్యక్రమంలో అనాథ జరిగిన సభలో మాట్లాడుతూ "ఎత్తుగడ పైనుంచాలను రైతుల్లో గా మనం ఎదుర్కొనక తప్పదు, దురదృష్టవశాత్తు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను అనుసరించి పూర్తిగా నష్టానికి గురయిన ప్రాంతాలను ప్రభుత్వం తప్పక కేంద్ర సహాయం ఇస్తుంది" అన్నారు.

కృష్ణ, ఉభయ గోదావరి జిల్లాలలో ప్రత్యేక ఆహార మండలం ఏర్పరిచిందు వలన త్వరలో ధాన్యం, బియ్యం ధరలు తగ్గుతాయనుకుంటున్నారు. ఈ మూడు జిల్లాలలో యుద్ధప్రాతిపదికన బియ్యం రవాణా సాగుతున్నందున గ్రామాలలో చౌక బియ్యం డిపోలు ప్రవేశపెట్టలేదని మంత్రి శ్రీ రామస్వామి తెలియజేశారు.

ఆర్థిక దుస్థితివల్ల సమితిలోని వివిధ విభాగాలలో ఏర్పడ్డ సంక్షోభాన్ని ఎదిరించుటకు వివరిస్తూ వి. డి. ఓ శ్రీ వై. వి. అమ్మిరాజు మంత్రికి మెమొరాండం సమర్పించారు.

పెద్దాపురం డిప్యూటీ కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. నరసింగరావు, డిప్యూటీ బహుకారీ దారు శ్రీ ఎం. హెచ్. దేవయ్య జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ వి.వి. రాజన్న, పెద్దాపురం సమితి అధ్యక్షులు శ్రీ ఎం. రాజారావు, కాకినాడ మున్సిపల్ చైర్మన్ శ్రీ యార్ల సూర్యనారాయణమూర్తి, శ్రీ చెరుకువాడ వెంకటరత్నం మంత్రి పర్యటనలో పాల్గొన్నారు.

ఉద్యోగుల సంఘం

పెద్దాపురం, డిసెంబరు 14—ఆంధ్ర ఎడిటోరియల్ వర్కర్స్ లాండ్ రికార్డ్స్ సర్వే గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తూర్పు గోదావరి జిల్లా శాఖకు ఈ కింది కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ నల్లి సూర్యనారాయణ. కార్యదర్శులు: శ్రీ ఎస్. సూర్యనారాయణ. శ్రీ బి. బోడబాబు. కార్యదర్శి: శ్రీ డి. వి. వెంకటరమణ. సహాయక కార్యదర్శులు: శ్రీ వి. ఎ. సత్యనారాయణమూర్తి, శ్రీ పి. హెచ్. వేణుగోపాలరావు. కోశాధికారి: శ్రీ ఎ. టి. ఆర్. కార్యనిర్వాహక సభ్యులు: శ్రీయుతులు పి. ఎస్. వి. ఆర్. మోహనకృష్ణారావు, కె. బుచ్చి, కుమారి కె. ఎం. సుబ్బలక్ష్మి, కె. ఎం. మీర్ దీన్, వి. వి. నారాయణస్వామి.

కాకినాడ డివిజన్

పెద్దాపురం, డిసెంబరు 14 — ఆంధ్ర ఎడిటోరియల్ వర్కర్స్ లాండ్ రికార్డ్స్ అండ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కాకినాడ డివిజన్ యూనిట్ కార్యనిర్వాహకవర్గానికి ఈ కింది వారిని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ ఎస్. సత్యనారాయణ. ఉపాధ్యక్షులు: శ్రీ ఎ. నాగభూషణరావు. కార్యదర్శి: శ్రీ వెన్నా సత్యనారాయణ. సంయుక్త కార్యదర్శి: శ్రీ పి. కామారి. కోశాధికారి: శ్రీ జి. సత్యనారాయణ. కార్యవర్గ సభ్యులు: శ్రీ పి. సోమేశ్వరరావు, శ్రీ వి. నారాయణరావు, శ్రీ కె. దాలాజినింగ్, శ్రీ ఎ. సుబ్బారావు.

పెద్దాపురం యూనిట్

పెద్దాపురం, డిసెంబరు 14—ఆంధ్ర ఎడిటోరియల్ వర్కర్స్ లాండ్ రికార్డ్స్ అండ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పెద్దాపురం డివిజన్ యూనిట్ కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఈ కింది వారు ఎన్నికయ్యారు: అధ్యక్షులు: శ్రీ వి. అంజనేయులు. కార్యదర్శి: శ్రీ పి. శ్రీనివాసం. కోశాధికారి: శ్రీ కె. సత్యనారాయణ. సభ్యులు: శ్రీ ఎం. రంగారావు, శ్రీ ఎస్. సూర్యనారాయణ.

క్షామప్రాంతంగా శ్రీకాకుళంజిల్లా

పకటించాలని స్వతంత్రపార్టీ నాయకుల విజ్ఞప్తి

శ్రీకాకుళం, డిసెంబరు 13 — గ్రామాలలోనూ పట్టణాలలోనూ అన్నపానీయాలు లేక ప్రజలు గడుగుతున్నారు. కాపాడ సభ్యులు నిమ్మాల జగన్నాథం, కరువు పరిశీలనా కమిటీ సభ్యులు కె. యర్రయ్య, పి. జగన్నాథం, పండి అప్పలనాయుడితో కలసి రోశయ్యకు, ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు.

కృష్ణా, ఉభయ గోదావరులలో ధాన్య సేకరణ సమస్య

రాజమండ్రి సమావేశంలో కలెక్టర్ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, డిసెంబరు 14— ఉభయ గోదావరులు, కృష్ణాజిల్లాల నుంచి పేరుకుంటున్న వరి ధాన్యాన్ని ప్రొక్యూరి చేయడానికి అవసరం అయిన ఎడ్డకులను గురించి చర్చించడానికి మూడు జిల్లాల కలెక్టర్లు శ్రీయుతులు వి ఎస్. కృష్ణన్, కె. సుబ్రహ్మణ్యం, జయకర్ వి. శాస్త్రి మొన్న ఇక్కడి సమావేశమై సంప్రతింపులు జరిపారు.

సమావేశంలో ఆయా జిల్లాకు చెందిన జిల్లా సివిల్ సప్లయిస్ అధికారులు కొన్ని గోలు అధికారులు కూడా పాల్గొన్నారు.

వచ్చే సంవత్సరం మార్చి అక్టోబరుగా ఇంకా మిగిలిన ధాన్యాన్ని వీరు ఎగుమతి చేయాలని ఎక్కువగా నిర్దేశించుకున్నది.

సమావేశానంతరం, పత్రికలకు పంపుదల చేసిన ప్రకటనలో తమ వద్ద ధాన్యం విల్వ ఉన్నవారందరూ అందు ఎకరాలలోపు ఉన్న రైతులతో సహా తమ ధాన్యాలు విల్వలు వివరాలను 15 రోజులు కొకసారి అసిస్టెంట్ గ్రేడింగ్ మరియు మార్కెటింగ్ ఆఫీసర్లకు తెలియజేయాలని తెలియజేశారు. ఆ విధంగా చెప్పినటువంటి వారి విల్వలను ఇస్తూ చేయడంతోపాటు వారి మీద ప్రాసిక్యూషన్ కేసు కూడా నడిపవలసిరాలదని ఆ ప్రకటనలో వివరించబడింది. ప్రకటించబడినటువంటి విల్వలను ప్రొక్యూరి చేయడం జరుగుతుందని, ధాన్యం లెవీ పట్టం కింద లెవీ చేయబడినవారివద్ద కూడా ప్రకటించబడని విల్వలను ప్రొక్యూరి చేయడం జరుగుతుందని వారు ప్రకటనలో స్పష్టంచేశారు.

ఈ సమావేశానికి మూడు జిల్లాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శులు శ్రీయుతులు ఎ. వెంకట్రామయ్య, బి.హెచ్. రామచంద్రరావు, జె.వి. శర్మలు హాజరయారు.

మిల్లుకు వేర్వేరుగా అమ్ముకొనదగినవిధంగా వున్న స్థానిక సప్లయీలకు సంబంధించినవారు కొన్ని అర్థవంతమైనవి తెల్పారు. ఇంతకుపూర్వం చేయబడిన నిర్ణయం ప్రకారం రెండు బాగేస్ ధాన్యం వర్షిత ధరలకు పుడ్ కార్పొరేషన్ మంజూరు ఇస్తే ఒక బాగేస్ ధాన్యం బహిరంగ మార్కెట్లో అమ్ముకోవడానికి వీలు ఉండేది. ఈ సమావేశం డిసెంబర్ ప్రారంభంనుంచి అమలులోకి వచ్చింది. కాని 15వ తేదీనుంచి అమలుజరుపవలసిన కొత్త ధరల ప్రకారం వేర్వేరుమార్కెట్టులో అమ్మే ప్రతి బాగేస్ ధాన్యానికి బాగేసు బ్యాగెస్ ధాన్యం వర్షిత ధరలకు పుడ్ కార్పొరేషన్‌కు ఇవ్వవలసి వుంటుందని వారు అన్నారు. ఈ విధానంవల్ల ధాన్యం ధరలు విపరీతంగా పెరగకుండా ఉండేటట్లు చేసినంగా పెరిగిపోగలవని, అక్రమ వ్యాపారస్థులను, పన్నులు ఎగవేసేవారిని ఈ విధానం ప్రోత్సహించగలదని వారు అన్నారు.

అయినప్పటికీ కలెక్టర్లు అనుకున్న లక్ష్యం మేరకు ఎగుమతుల వ్యాపారం పర్యవసించిందనికే నిర్ణయించారు.

శ్రీ కాళహస్తీశ్వర దేవస్థానం కార్యాలయ భవనానికి దేవాదాయ శాఖమంత్రి (శ్రీ ఆర్. రామలింగరాజు శంకుస్థాపన చేసినప్పటిచిత్రం

'బియ్యం సరఫరాలకు నా ప్రయత్నాలు ఫలించడంలేదు'

అనంతపురం జిల్లా పరిషత్తు సమావేశంలో కలెక్టరు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) అనంతపురం, డిసెంబర్ 14 —

"జిల్లా జనాభా అవసరాలకు సరిపోయే బియ్యం సేకరించడంలో నా ప్రయత్నాలు ఫలించడం లేదు" అని కలెక్టరు శ్రీ డి. అరోరా మొన్న పరిషత్తు సమావేశంలో వెల్లడించారు.

మొన్న జరిగిన జిల్లాపరిషత్తు సమావేశానికి చైర్మన్ శ్రీ టి. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టర్ శ్రీ డి. అరోరా హాజరై అప్పుడప్పుడు వివరణలు ఇచ్చారు.

పక్షం రోజుల్లో జిల్లాలో కరవు తీవ్రతపై చాలా ఆందోళన చెంది, తమ ఆవేదనను వ్యక్తపరచారు.

శ్రీ శివరామిరెడ్డి, శ్రీ అంజనరెడ్డి మాట్లాడుతూ, ప్రతిదానికి వందల్లో లేవని జవాబు చెప్పుచున్నారని, ఈ పరిస్థితిలో జిల్లా పరిస్థితి ఏ రీతిగా అవుతుందని అన్నారు

ఈ సమావేశంలో మే కరవు గురించిన తీర్మానాలు చేయడమే తప్ప ప్రజలకు జరిగిపోయేది ఏమీలేదని, కనుక హైదరాబాద్ వెళ్ళి ముఖ్యమంత్రి ఇందిరమ్మను అందరం నిర్బంధగ్రహం చేయవలెనని వారు సూచించారు.

శ్రీ ఎ. చిదంబరరెడ్డి మాట్లాడుతూ, సత్యాలు అవేశపడవద్దని, అందరం కలసి ఒకసారి ముఖ్యమంత్రిని చూడడం అవసరమని అన్నారు. సత్యాలు అందరు అందుకు అంగీకరించారు.

చైర్మన్ శ్రీ టి. రామచంద్రారెడ్డి అందరు 20 వ తేదీన సమావేశం కావాలని సన్నారు. 20 తేదీన ముఖ్యమంత్రి వద్దకు రాయబారం వెళ్ళడాన్ని గురించి ప్రత్యేకంగా చర్చిస్తారు.

జిల్లా కలెక్టరు శ్రీ డి. అరోరా అహోరాత్రాలు ఈ జిల్లాకే ప్రత్యేకంగా లేదని అన్నారు. గోధుమలు నెలకు 80 టన్నులు మాత్రమే ఇస్తారని, మరికొంత కావలెనని ప్రభుత్వానికి వ్రాశామని అయన అన్నారు.

చైర్మన్ శ్రీ రామచంద్రారెడ్డి జాతీయ ముఖ్యమంత్రివి, రెవెన్యూ మంత్రివి కలసి కొన్ని జిల్లాలో కరవు తీవ్రతను పరిశీలించడానికి వెంటనే వచ్చి పర్యటించవలసినదిగా కోరామని, కాని వారు ఇంతవరకు నుముఖంగా లేరని తెలియజేశారు.

జిల్లాకు ప్రత్యేకంగా ఆహార ధాన్యాలను ఎంపచవలెనని, కరవు ఎక్కువగా చేటుపడవలెనని, పైలట్ ఇరిగేషన్ పనులు చేయవలెనని, తక్కావి అప్పులు ఇవ్వవలెనని తీర్మానించారు.

ఇక్కడి స్టోర్సులో బియ్యంకాని, గోధుమలుగాని, ఏయలేదు. గోధుమలు వచ్చి రెండు నెలలు పైగా అయింది, రెండురోజులుగా బియ్యం లేక ప్రజలు అల్లాడిపోతున్నారు. కూలీమార్కెట్ రేటు కేజీ రు1.50పై పెరిగింది, కాని అధికారి దొరకడంలేదు. పరిస్థితి తీవ్రంగావున్నది.

కడప జిల్లాలో 146 వేల టన్నుల బియ్యం లెవీ

మిల్లర్ల నుంచి సేకరించనున్నట్టు కలెక్టరు వివరణ

కడప, డిసెంబర్ 14—రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రొక్యూర్‌మెంటు పాలసీ ప్రకారం కడప జిల్లాలో మిల్లర్ల నుంచి 146 వేల టన్నుల బియ్యాన్ని సేకరించడం జరుగుతుందని కలెక్టర్ శ్రీ ఆర్. ఎం. ఖాన్ జిల్లా ఆహార ఎంక్వైరీ కమిటీలో పరిశీలిస్తూ పరిశీలన సమావేశంలో ఇటీవల పేర్కొన్నారు.

మిల్లర్ల లెవీని గురించి శ్రీ ఖాన్ వివరిస్తూ జిల్లాలో 41 షెల్లరుకమ్ హల్లర్లు. 35 హల్లర్లను వున్నాయని, వాటికి ఈ లెవీని విధిస్తుందని పేర్కొన్నారు. రోజుకు ఎక్కువ బియ్యాన్ని తయారు చేస్తున్న ఎనిమిదిగురు 15 హల్లర్లను ఈ లెవీనుంచి మినహాయించడం జరిగిందని అన్నారు.

ఉత్పత్తిదారులనుంచి మూడు వేల టన్నుల బియ్యాన్ని సేకరించడం జరుగుతుందని చెప్పబడినట్టు కలెక్టరు వివరించారు. ఈ లెవీ పద్ధతి అయిదు ఎకరాలకంటె ఎక్కువ ఎకరాలు పరకు భూమి వున్న వారు ప్రభుత్వానికి ఎకరానికి రెండు క్వింటాళ్ళు వరి ఎకరాలకంటె ఎక్కువ భూమిలో వరి పండించినవారు ఎకరానికి మూడు క్వింటాళ్ళు వరుసగా చల్లించాలని అయిన అన్నారు. వర్షం ఆధారపడిన వరికి ఈ లెవీ నుంచి మినహాయించారు.

ఈ జిల్లాలో సేకరించిన ధాన్యాన్ని జిల్లా ప్రజలకు మాత్రమే ఉపయోగించడానికి నిలువచేస్తారని కలెక్టరు పేర్కొన్నారు.

క్షామప్రాంతంగా కొవిలకూలూకా

శాసన సభ్యుడు శ్రీ సుబ్బనాయుడు విజ్ఞప్తి

కావలి, డిసెంబరు 13— కావలి రెవిన్యూ డివిజన్‌లో వంటల పరిస్థితి గురించి వివరిస్తూ, వెంటనే సహాయ కార్యక్రమాలను చేపట్టవలసిందిగా శాసనసభ్యులు శ్రీ గొట్టిపాటి సుబ్బనాయుడు ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి టెలీగ్రామ్ ద్వారా విజ్ఞప్తి చేశారు.

కావలి తాలూకా ఈమధ్య క్షామప్రాంతంగా ప్రకటించి, సహాయ కార్యక్రమాలను చేపట్టాలని శ్రీ సుబ్బనాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా సహాయ కార్యక్రమాలను అయన సూచించారు.

వారి సహకారాలను ప్రారంభించాలని, దూరపుకొండ, బుచికాని పాలెం ప్రాంతాలలో ఉపాధి పనులు చేపట్టాలని, ముఖ్యమంత్రులలో గాలి విత్తు చేయాలని శ్రీ నాయుడు పేర్కొన్నారు.

కరవు ప్రాంతాలకు రాయితీ

కరవు ప్రాంతాలలో ఇప్పటివరకు ఇచ్చిన రాయితీ ఇవ్వడం జరుగుతుందని, ఇప్పుడ

"వెదురింపులకు ప్రధాని లొంగడం శోచనీయం"

అధికార భాషల బిల్లును వ్యతిరేకిస్తూ పార్లమెంటులోని డి.ఎం.కె.గ్రూప్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 14 — అధికార భాషా సవరణ బిలుకు సవరణ ప్రతిపాదించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందుచేత తాము హిందీయేతర ప్రాంతాల ప్రజల ప్రయోజనాల దృష్ట్యా అటి ప్రతిపాదనను వ్యతిరేకించాలని నిర్ణయించామని ద్రవిడ మున్నేత్ర కజగం పార్లమెంటు గ్రూపు నాయకుడు శ్రీ కె. అంబజగన్ ప్రకటించారు.

లోకసభలో అధికార భాషా సవరణ బిలు ప్రతిపత్తు ఎత్తం అనంతరం శ్రీ అంబజగన్ ఒక ప్రకటన చేస్తూ, అధికార భాషా సవరణ బిల్లు ప్రస్తుతం ప్రతిపాదించే రూపంలో మన పార్టీకి ఆమోదయోగ్యం కాదని అన్నారు.

వారీయ ప్రధానులు నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి యిచ్చిన హామీల నీళ్లు కార్చి వేయడం జరిగిందని ఆయన విమర్శించారు.

హిందీ ఇంపీరియలిస్టు బ్లాక్ వెదురింపులకు ఇందిరా ప్రధాని లొంగిపోవడం విచారం. ఇది శోచనీయం కలుగజేస్తున్నదని ఆయన అన్నారు.

హిందీయేతర రాష్ట్రాలలో హిందీ రాష్ట్రాలు హిందీ భాషలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపవచ్చును. అయితే హిందీ ప్రతికి ఇంగ్లీషు అనువాదం జతచేరడాలనే సవరణకు అఖిలభారత సర్వీసులలో ప్రవేశం కోరేవారు. హిందీ లేదా ఇంగ్లీషు ఎన్నికైనా వుండాలనే సవరణను కాయు వ్యతిరేకిస్తున్నట్టు ఆయన తెలిపారు.

ప్రస్తుతం లోకసభలో ప్రతిపాదించిన రూపంలో అధికార భాషాసవరణ బిల్లును మరింతగా ఆమోదించే విధంగా ప్రధాని మూడడం సహృద్భావ సూచనగా వుండగలదని ఆయన అన్నారు.

అధికార భాషా సవరణబిల్లుకు సవరణలను ప్రధాని ఆమోదించారనే వార్త ఏదుగు పాటూ వచ్చిందని ఆయన అన్నారు.

తమసవరణలో నెహ్రూ శాసించిన హామీలను ప్రధాని నమ్ముచేస్తున్నదని ఆయన విమర్శించారు.

హిందీయేతర ప్రాంతాల ప్రజల అభీష్టాలకు ప్రధానికి ఇప్పుడే విశ్వాసం వెల్లడయినదని, హిందీయేతర ప్రాంతాల ప్రజల దృక్కోణాలకు ఆమె కెట్టి గౌరవం లేదనే దురభిప్రాయం కలుగుతున్నదని ఆయన అన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ హిందీకి మద్దతు ప్రధాని ఎరిగిన లోపిరియస్సాలిండా ప్రోనివున్నారని ఆయన అన్నారు.

15-12-67 నుండి
లీలామహల్ — విజయవాడ
రోజూ 3 ఆటలు
ఆదివారం ఉదయం ఆట కూడా కలదు

రాడీలకు రాడీ
(సినిమాస్కోప్ కలర్)
(Fistful of Dollars)
SUVARNA

ఇండోర్‌లో తగ్గి ప్రశాంత పరిస్థితి

కర్ఫ్యూ ఉల్లంఘించినందుకు 80 మంది అరెస్టు

ఇండోర్, డిసెంబర్ 14 — ఇండోర్‌లో నిన్న ప్రశాంత పరిస్థితి ఏర్పడినట్టు అధికారులు ప్రకటించారు. ఇంగ్లీషు వ్యతిరేక ఆందోళన మొన్నటి రౌద్రరూపం దాలిన సందర్భంలో 16 గంటల పాటు కర్ఫ్యూ విధించారు. ఈ కర్ఫ్యూను నిన్న ఇదివరకు అనగంటలకు తొలగించారు.

దుకాణాలు, వ్యాపార సంస్థలు, కాలేజీలు స్కూల్స్ నేడు మామూలుగా పనిచేశాయి.

అయితే నగరంలో మాత్రం నేటి నుంచి భారం రోజులపాటు 144 సెక్షన్ను, ఒకేచోట నుంచి తత్వాలను జారీచేశారు.

జనహరి పాడ్కాదిగ్గర జరిగిన స్వల్ప సంఘర్షణ మినహా ఎట్టి సంఘర్షణలు జరిగలేదని పోలీసులు చెప్పారు.

నిన్నటి పరిణామాలలో ఒక పోలీసు సబ్-ఇన్స్పెక్టర్, ముగ్గురు హెడ్ కానిస్టేబుల్స్, నల్గురు కానిస్టేబుల్స్‌తో సహా 12 మందికిపైగా గాయపడినారు.

80 మంది అరెస్టు

కర్ఫ్యూను ఉల్లంఘించినందుకు నేటి ఉదయంవరకు 80 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

బొంబాయిలోని వర్క్‌షాపులో అగ్నిప్రమాదం

లక్షన్నర రూపాయల ఆస్తినష్టం: ముగ్గురికి గాయాలు

బొంబాయి, డిసెంబర్ 14 — ఉత్తర బొంబాయిలోని కుర్లాలోగల ఒక గరాజ్ వర్క్‌షాపులో సంభవించిన అగ్నిప్రమాదంలో ముగ్గురికి శరీరం కాలి గాయాలు ఏర్పడగా లక్షన్నర రూపాయల వరకు ఆస్తినష్టం సంభవించింది.

మూడు లారీలు, పెద్ద మొత్తంలో విడిభాగాలు ఈ ప్రమాదంలో ధ్వంసమయ్యాయి.

వరికరాని మానవగుడ్డల కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్టు అగ్నిమాపక దళం వారు తెలియజేశారు. గాయపడిన వారిని ఆస్పత్రిలో చేర్చారు.

డిసెంబర్ 15 వ తేదీన జరగవలసిన మైసూరు కాంగ్రెసు ఎన్నికలు 22 వ తేదీకి వాయిదా వేసినట్లు బెంగుళూరు వార్త.



విశాఖపట్నంలో ఆంధ్రయూనివర్సిటి స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి చాన్సలర్ శ్రీ థానుపిళ్ళై "డి. లిట్" గౌరవ బిరుదు ప్రదానం చేస్తున్నప్పటి చిత్రం

క్రీడాభిరామం

ఇండియా క్రికెట్టు జట్టు

రెండు వికెట్ల తేడాతో గెలుపు

యల్లోర్న్(విక్టోరియా), డిసెంబర్ 14 — నిన్న ఇక్కడ జరిగిన ఒక రోజు మ్యాచ్‌లో ఇండియా క్రికెట్టు జట్టు, విక్టోరియా కంట్రీ ఎలెవన్‌ను రెండు వికెట్ల తేడాతో ఓడించింది.

స్థానిక జట్టు 169 పరుగులకు ఆలవుట్ చేసిన ఇండియా జట్టు 8 వికెట్లు నష్టానికి 170 పరుగులు చేసింది.

ఆట ఆడవలసిన మైదానంలో వీరు పిలిచి వున్నందున భోజన విరామం తర్వాత ప్రక్క మైదానంలో ఆటను ప్రారంభించడానికి పరేడి అంగీకరించాడు.

కంట్రీ ఎలెవన్ బ్యాటింగ్ ప్రారంభించిన దాదాపు 90 నిమిషాలలో 169 పరుగులు సాధించింది. లెన్‌హార్ (40), రెస్ట్‌ఫార్న్ (49) మూడవ వికెట్టు స్టాండ్‌లో 29 నిమిషాలలో 65 పరుగులు సాధించారు.

ఇండియన్ బౌలర్ లో వి. సుబ్రహ్మణ్యం 61 పరుగులకు నాలుగు వికెట్లు తీసుకొన్నాడు. ప్రసన్న 31 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టగా కాలికి గాయం తగిలిన పటౌడి నిన్నటి మ్యాచ్‌లో పాల్గొని ఒక వికెట్ పడగొట్టాడు.

ఎక్సెస్ అస్ట్రేలియా జట్టుతో మొదటి మ్యాచ్‌లో ఆడుకుండగా కాలి పిక్కకు తగిలిన గాయం దాలాపరకు మానినప్పటికి, పటౌడి 23 వ తేదీ నుంచి అడలైడ్‌లో జరిగే మొదటి టెస్ట్‌లో పాల్గొనకపోవచ్చునని భావిస్తున్నారు.

పటౌడి నిన్నటి మ్యాచ్‌లో ఇండియా జట్టులో అందరికంటె ఎక్కువ పరుగులు చేసినప్పటికి, అది పరుగులు తర్వాత, తనబదులు రన్నరును పెట్టుకొనవలసి వచ్చింది.

గుంటూరు జిల్లా ఆటల పోటీలు

విజేతలకు బహుమతి ప్రధానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 14 — గుంటూరు జిలా ఆట పోటీలు ఇటీవల ఇక్కడ జరిగిన పైనల్స్‌ను జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి. హనుమంతనాయుడు ప్రధాన సందర్శకుడిగా పాల్గొని బహుమతి ప్రదానం చేశారు. శ్రీ కె. వరదసింహారావు అధ్యక్షుడు స్వాగతం చెప్పారు. జిలా పౌర సంబంధాల అధికారి శ్రీ జి. కుమారస్వామిరెడ్డి ఆటల పోటీలను కొనసాగించారు.

ఫలితాలు: నిన్నటి బాస్కెట్‌బాల్: పై. ఎం. సి. ఎ. "ఎ" గుంటూరు, పుట్‌బాల్: గుంటూరు (గ్రీన్), వాలీబాల్: గుంటూరు టౌన్ వాలీబాల్ అసోసియేషన్. బ్యాడ్మింటన్: గుంటూరు ధనుంజయ టీమ్ షటిల్: టి. డబ్ల్యు. ఎడ్డీ హాకీ: హాకీ క్లబ్బు "ఎ" గుంటూరు. టేబుల్ టెన్నిస్ (సింగిల్స్) జి.వి. యస్. విరభద్రరావు — యూనిటెలిగ్ గుంటూరు, టేబుల్ టెన్నిస్ (డబుల్స్) జి.వి.యస్. విరభద్రరావు, ఎమ్. రమేశ్ కుమార్ — స్టేట్ బ్యాంకు గుంటూరు, కబడ్డీ: ఒంగోలు దపజన్.

బాలురు: బాస్కెట్‌బాల్ పై.ఎం.సి.ఎ. "ఎ" గుంటూరు, ఫుట్‌బాల్: దక్షిణ సెంట్రల్ ఇన్‌స్ట్రాక్టర్ గుంటూరు, వాలీబాల్: నర్సరావుపేట, బ్యాడ్మింటన్: ఒంగోలు దపజన్.

పురుషులు: వంద మీటర్ల పరుగు: ఎస్. ఎ. వి. వి. ఎస్, వర్మ, రెండువందల మీటర్ల పరుగు: ఎస్. ఎ. వి. ఎ. ఎస్, వర్మ, నాలుగు వందల మీటర్ల పరుగు: ఎస్. ఎ. వి. వి. ఎస్. వర్మ 1,500 మీటర్ల పరుగు: కె. హరిగోపాల్, హై జంప్: వి. కోటేశ్వరరావు, లాంగ్ జంప్: ఎస్.ఎ.వి.ఎస్.ఎస్. వర్మ, హాప్ స్టెప్ జంప్: ఎస్. ఎ. వి. వి. ఎస్. వర్మ, పోల్ వాల్ట్: వి. ఆశీర్వాదం, షాట్ పుట్: జి గోపీచంద్, రిలే: ఆర్. టి. సి. గుంటూరు. డిస్కస్ త్రో: జి. శేషయ్య.

బాలురు: వంద మీటర్ల పరుగు: ఎస్. బుల్లయ్య, రెండు వందల మీటర్ల పరుగు: ఎ.వి. కట్టంరాజు, నాలుగు వందల మీటర్ల పరుగు ఎ. వి కట్టంరాజు, 1,500 మీటర్ల పరుగు: జి. శ్యామసుందరరావు, హై జంప్ కరీంబేగ్, లాంగ్ జంప్: డి. ఎస్. కృష్ణమూర్తి, హాప్ స్టెప్ జంప్: డి. ఎస్. కృష్ణమూర్తి పోల్ వాల్ట్: కరీంబేగ్, షాట్ పుట్: కె. వెంకటేశ్వర్లు. రిలే: ఎ. వి ఆర్. ఎం. కృష్ణ కె నాలి, డిస్కస్ త్రో: కె. వెంకటేశ్వర్లు.

బాలికలు షటిల్ బ్యాడ్మింటన్: పుపన్న కాలేజి "బి" టీము. నెట్ బాల్: పుపన్న కాలేజి "ఎ" సూడెంట్సు. త్రో బాల్: పుపన్న కాలేజి "ఎ" బాలీ బ్యాడ్మింటన్: పుపన్న కాలేజి "ఎ" టెనికాయిట్: వి. వి. ఎస్. కుమారి, అండ్ పార్టనర్.

తూర్పు గోదావరి క్రికెట్ అసోసియేషన్

కాకినాడ, డిసెంబర్ 14 — కాస్మో పారిటన్ క్లబ్ ఇటీవల జరిగిన సమావేశంలో కలెక్టరు శ్రీ పి. ఎస్. కృష్ణన్ పోషకులుగా తూర్పు గోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేయాలని తీర్మానించింది. ఈ కింది వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ కె.ఎ. నారాయణస్వామి, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు దంటు భాస్కరరావు, ఎస్. నిజాగాతుల్లా, వి. కె. శ్రీనివాసన్, ముప్పన రామారావు, దాకరు పి.ఎన్. రావు, గౌరవ కార్యదర్శి: శ్రీ కె. గోపన్న, సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు చిన రంగనిరాజు జె. శుక్రదరరావు, కోశాధికారి: శ్రీ కె. వి. వేదాంతాచారి.

చుక్కలంటిన చక్కెర ధర

ఒంగోలు, డిసెంబరు 14 — చక్కెరకు కంట్రోలు పూర్తిగా తొలగించిన పరిణామంగా అది అసలు లభ్యంకాకపోవడం లేదు సరిగా. గత వారం రోజులలోను దానిధర విపరీతంగా పెరిగిపోతున్నది.

ఇదివరకు ఇక్కడ కిలో చక్కెరధరలు అయిదున్నర, ఆరు రూపాయల మధ్యలో వున్నది.

హైదరాబాద్‌లో అటల పోటీలు

కాకినాడ, డిసెంబర్ 13 — జాతీయ పాఠశాలల 13 వ ఆటంపోటీలు రాష్ట్రవిద్యాశాఖ ఆధ్వర్యాన వచ్చే సంవత్సరం జనవరి మూడవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు హైదరాబాద్‌లో జరుగుతాయి.

బాస్కెట్‌బాల్, ఎథ్లెటిక్స్, హాకీ, షటిల్ బాడ్మింటన్, జిమ్నాస్టిక్‌లలో రాష్ట్రజట్టులను ఎన్నిక చేయడానికి 15వ తేదీనుంచి హైదరాబాద్‌లో ట్రయల్ మాచ్‌లు జరుగుతాయి. ఆటలన్నిటి ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్పెక్టరు, కాంవల్లి, హైదరాబాద్‌కు రిపోర్టు చేయవలెను డిసెంబర్ 31 వ తేదీ నాటికి ఆటగాళ్ళకు 19 సంవత్సరాలకు మించి వుండరాదు. ట్రయల్ మాచ్‌లు జరిగే సందర్భంలో హెడ్మాస్టరు నుంచి వయస్సు సంబంధించిన సర్టిఫికేటును పొంది వుండవలెను.

గుడివాడలో ద్వితీయ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

గుడివాడ, డిసెంబరు 14 — టాస్ గేమ్స్, స్పోర్ట్సు అసోసియేషన్ వారి ఆధ్వర్యాన అక్కినేని నాగేశ్వరరావు కళాశాలవారు ద్వితీయ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను కళాశాల ఆడిటోరియంలో ఈ నెల 28, 29, 30వ తేదీలలో నిర్వహించనున్నారు. పోటీలలో ఆంధ్రప్రదేశ్‌లో వివిధ అందరు పాల్గొనవచ్చు. పోటీలు పురుషులకు డబుల్సు, సింగిల్సు, స్త్రీలకు డబుల్సు మిక్సెడు డబుల్సు నిర్వహిస్తారు. బయట నుంచి వచ్చే టీములకు ఉచిత భోజన వసతి, పొత్కాలను కల్పిస్తారు. ఎంట్రీలు ఎంట్రీఫీజుతోసహా ఈ నెల 21వ తేదీన కాని, అంతకుముందుకాని "శ్రీ పాపారావు ఆర్గనైజింగ్ సెక్రటరీ"కి అందేట్టు పంపాలి.

శ్రీకాకుళం జిల్లాలో కరవు పరిస్థితులు

ముఖ్యమంత్రికి లచ్చన్న ప్రభృతుల మెమొరాండం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 14 — రాష్ట్ర అసెంబ్లీ వి ప్రతిపక్ష నాయకుడు శ్రీ జి. లచ్చన్న ముఖ్యమంత్రి, సివిల్ సప్లయిస్ మంత్రి, మైనర్ ఇరిగేషన్ మంత్రి, రోడ్స్ బిల్డింగ్స్ మంత్రి ప్రభృతులను కలసుకొని శ్రీకాకుళం జిల్లాలో ఏర్పడిన జీవన పరిస్థితులను గురించి ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

శ్రీ లచ్చన్న వెంట శ్రీ వి. నారాయణస్వామి, శ్రీ ఎ. దాదిబాబు, శ్రీ అల్లా వెంకటరావుగారలు కూడా ఉన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో ఏడు తాలూకాలలోనే కరవు పరిస్థితులు వున్నట్టు భావించడం పొరపాటని, జిల్లాలో వి అన్ని తాలూకాలు జీవనానికి గురయినవని వారు ఆ మెమొరాండంలో తెలియజేశారు.

ముఖ్యమంత్రి వారికోర్కెలను పానుభూతితో పరిశీలించగలనని వాగ్దానం చేశారు.

సివిల్ సప్లయిస్ మంత్రి 26 వ తేదీ నుంచి జిల్లాలో మూడురోజులపాటు పర్యటించగలనని వాగ్దానం చేసినట్టు తెలుస్తున్నది.

విపణి వీధి

విజయవాడ, డిసెంబరు 14 —

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	510.00
" 10 గ్రాములు	5.20

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	510.00
పాలకొల్లులో	490.00
అమలాపురంలో	470.00

అపరాలు

కందులు	140.00
మినుములు	130.00
పెసలు	115.00
శనగలు	200.00
వేరుశనక్కాయ	98.60
వేరుశనగ పప్పు	148.75
వేరుశనగ నూనె	303.00

ధాన్యం (కొత్తవి)

అక్కుమ్ము	34.50
వెంబర్లు	41.25

బియ్యం (కొత్తవి)

అక్కుమ్ము	72.00
వెంబర్లు	86.42

మద్రాసు మార్కెట్ (ఓపెనింగ్)

మద్రాసు, డిసెంబర్ 14 —

వేరుశనగ నూనె	804.00
వేరుశనగ పిండి	38.00
వేరుశనగపప్పు	121.00
ఆముదపు నూనె	315.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, డిసెంబర్ 14 — శ్రీ కె. జయప్రకాష్‌రామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. పోస్ట్ : వెం. (43989)

[ధరలు 100 కె. జి. లకు]

వరుపు	230.00 250.00
కందులు	145.00 154.00
ఎర్ర కందులు (చిన్నవి)	135.00 145.00
పెసలు	120.00 130.00
మినుములు	134.00 140.00
శనగలు	185.00 190.00
ఉలవలు	65.00 66.00
వెల్లం	170.00 175.00
తైదులు	60.00 65.00
మిర్చి	145.00 200.00
చింతపండు	350.00 430.00
ఉల్లిగడ్డలు	26.00 30.00
గోధుమలు	165.00 175.00
జొన్నలు	92.00 93.00
నువ్వులు	185.00 215.00
ఇలాతి పలుకులు చిన్నవి	118.00 120.00
ఇలాతి పలుకులు పెద్దవి	165.00 170.00
ఆముదాలు	128.00 130.00
ఎత్తి గింజలు	62.00 64.00
పెద్ద కందిపప్పు	230.00 235.00
చిన్న కందిపప్పు	220.00 225.00
మినపపప్పు	182.00 183.00
పెసరపప్పు	170.00 173.00
నిలిశనగపప్పు	248.00 250.00
దనియాలు	85.00 120.00
ఇలాతికాయ	100.00 110.00
ఎలకనూనె (10 కె. జి.)	29.75 —
ఎర్ర గోధుమలు	— —
మక్కా గోధుమలు	— —
శనగపప్పు	66.50 67.00

నందిగామ సమితిలో "ఐ. ఆర్. 8" వరి

రామవాపురం, డిసెంబరు 14 — కృష్ణా జిల్లా నందిగామ పంచాయతీ సమితిలోని పోరంకిలో శ్రీ చెరుకూరి లక్ష్మీనారాయణ ఎకరాకు 38 బస్తాలు నందిగామలోని త్రిపురనేని మార్కండేశ్వరరావు ఎకరాకు 36 బస్తాలు "ఐ ఆర్. 8" వరివంగడం నందించి సమితిలో అధిక దిగుబడిని సాధించారు.

వెనుకబడిన ప్రాంతమైన నందిగామ పంచాయతీ సమితిలో వరివంగడాలలో ఇంత దిగుబడి రావడం ఇదే మొదటిసారి.

గ్రామస్థాయి కార్యకర్త, వ్యవసాయిక విస్తరణ కార్యకర్త సలహాలను పాటించి రైతులు ఈ ఫలితాన్ని సాధించగలిగారు.

డిసెంబరు 15 వ తేదీన జరగవలసిన తమిళనాడు కాంగ్రెసు కమిటీ సమావేశం వాయిదా పడింది.

* కృతజ్ఞత *

విజయవాడలోని శ్రీ జి. కామరాజు, శ్రీమతి జి. సత్యవతిగార్లు తమ కుమారుడు చి॥ మంగరాజు (రాజాజి) కి మద్రాసు శ్రీ వి. పేణుగోపాల్ కుమార్తె చి॥ పద్మప్రియతో 27—11—67 తేదీన జరిగిన వివాహ సందర్భమున స్వయంగావిచ్చేసిన సన్మానమునకు హాజరైన, ఆశీర్వాదములు పంపిన, పెండ్లి కానుకలు బహుమతులిచ్చిన మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు యావన్మందికి తమ కృతజ్ఞతాపూర్వక వందనము లర్పిస్తున్నారు.

ఇదే వ్యక్తిగతంగా మా కృతజ్ఞతను అంగీకరింపవలసిందిగా కోరుతున్నాము.

గొప్ప రాఫిల్
ఒరిస్సా ప్రభుత్వంచే అనుమతించబడినది.

మీరు ఒక రూపాయి మాత్రమే వెచ్చించి లాటరీ టికెట్ కొన్నట్లయితే

రాత్రికి రాత్రే భాగ్యవంతులు కావచ్చును.

రు. 1,30,000

మా రజితోత్సవ సందర్భంలో 29-10-1967 వ తేదీన జరిగిన డ్రాలో విజయం పొందినవారు: పి. సి. సర్కార్, 4, భాబనాథ్ సేన్ వీధి, కలకత్తా-4.

రు. 50,000 ల ద్వితీయ బహుమతి అందినది. గెలుపొందిన వారు: శ్రీ మువ్వులాల్ S/o సిమోలాల్ నైయా సర్/పి ఓ. సాల్టా జిల్లా హుగ్లీ పూరి (ప. బ) మరియు 650 బహుమతులు. రు. 75 00 000 లకుపైగా మొత్తాన్ని బహుమతులలో ఎందడం జరిగింది. ఒరిస్సాలో పేదలకు ఇవ్వడానికై ఇచ్చిన మొత్తం విధులు రు. 95 00 000 వివిధ రాష్ట్రాలలో ప్రదర్శన దిగువ. తృతీయ బహుమతులు ఆశ్చర్యకరమయిన సంఖ్యలో వుంటాయి. కాని వివిధ రాష్ట్రాలకు చేయవేయగా డ్రా జరపి అర్హులకు అనుసరించి వుండదు.

	ప్రథమ బహుమతులు	ద్వితీయ బహుమతులు	తృతీయ బహుమతులు	
ఆంధ్ర	9	4	10	రు. 10,94,000
మద్రాసు, కేరళ, మైసూరు	3	3	3	రు. 6,34,000
కర్నాటక్	1	2	1	రు. 1,78,000
యు. పి. & ఢిల్లీ	2	3	7	రు. 5,51,000
గుజరాత్	3	1	2	రు. 2 90,000
బెంగాల్	16	7	11	రు. 18,84,000
ఒరిస్సా	4	2	—	రు. 5 05,000
బీహార్ & అస్సాం	1	3	4	రు. 3,75,000

ఛాలెంజ్ బహుమతులలో ఇంత మొత్తం ఇండియాలో ఏ లాటరీ పంచలేదు.

టికెట్లు కొనుక్కు ఎందుకు ప్రయత్నించకూడదు:

గొప్ప లాటరీ అవకాశం

డ్రా తేదీ: 12-1-1968

డ్రా తేదీ: 25-2-1968

కె. సి. చారిటీస్ ఫండ్ లాటరీ,
భువనేశ్వర్-1, (గంజాం) ఒరిస్సా






ఎసిసి సిమెంట్

పుష్కలముగా లభిస్తోంది...
నిర్ణయింపబడిన రైలు చార్జీలు చేర్చిన ధర
మరియు చిల్లర ధరలు

20 బస్తాల ఎసిసి సిమెంటుతో మీ పొలములో
చాల కాలము ఉండే నిర్మాణ పనులను
చేయుటకు సరిపోయే కాంక్రీటు తయారవుతుంది.

ఉదాహరణకు:
20 బస్తాల ఎసిసి సిమెంటుతో వీటిని కట్టుకోవచ్చును:
నూతిచుట్టూ 1.5 మీ. వెడల్పు అయిన నూతి పట్టెము
3 మీ. X 3 మీ. కొలతలో పశువులశాల, కుడితి తొట్టె, తూములతో సహా.
5 మీ. X 3 మీ. కొలతలో పశువులకు నీళ్ళు, ఆరు కుడితి తొట్టెలు
3 మీ. X 1 మీ. కొలతలో నీటితొట్టె, దాని చుట్టూ 5 మీ. చదరపు పట్టెము.
3 మీ. X 2.5 మీ. కొలతలో నాలుగు ఎరువుల గుంటలు.
మామూలుగా పెద్దదైన సెప్టిక్ టాంకు
135 పోతపోసిన కాంక్రీటు హద్దు స్తంభములు
60 మీ. పొడుగైన తెరిచివున్న కాలువ.

మీ అవసరములకు దయచేసి మీ దగ్గరగానున్న ఎసిసి స్టాకిస్టును లేక ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, 66 ఎ. రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదును సంప్రదించండి.

ఎసిసి నాణ్యమైన సిమెంట్ యొక్క చిహ్నము

కట్టడములకు సంబంధించిన సమస్యలకు ఉచిత పారిభాషిక సలహాకు యీ ఎడ్రసుకు వ్రాయండి:
ది కాంక్రీట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, రహమత్ బిల్డింగ్, 66ఎ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్ • ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

CMI-6666

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada
Editor: Narla Venkateswara Rao